ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
శుక్రవారం | 04 జులై, 2025 | పేజీలు :08

# వడ్డేపల్లి గ్రామాన్ని సందర్శించిన సబ్ కలెక్టర్



**ప్రజాపక్షం/నిజాంసాగర్:** నిజాంసాగర్ మండలంలోని వడ్డేపల్లి గ్రామాన్ని గురువారం బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి సందర్శించారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సమావేశం సబ్ కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న అనంతరం ఆమె గ్రామంలో సింగిల్ ఫేజ్ మోటార్లను మరమ్మతులు చేయించడమే కాకుండా గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మద్యాహ్నా భోజనం, తరగతి గదులను ఆమె తిరిగి పరిశీలించారు. మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన భోజనం విద్యార్థులకు అందించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయున్ని ఆదేశించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో సబ్ కలెక్టర్ వెంట గ్రామపంచాయతీ కార్యదర్శి, పాఠశాల అద్యాపకబృందం, ఇండ్ల కమిటీ సభ్యులు ఉన్నారు.

# మహిళా సంఘాలకు రూ.1,39 కోట్లు చెల్లింపు



## కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న లోన్ బీమా ప్రమాద బీమా పథకం క్రింద మన పెద్దపల్లి జిల్లాలో ఇప్పటి వరకు మరణించిన 91 మహిళలకు కోటి 39 లక్షలు 96 వేల 861 రూపాయల క్లెయిమ్ చెల్లించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. .ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద స్వయం సహాయక మహిళా సంఘాల్లోని మహిళలకు ప్రభుత్వమే ప్రీమియం చెల్లిస్తూ లోన్ బీమాప్రమాద బీమా పథకాలను అమలు చేస్తుందని అన్నారు. మహిళా సంఘాల్లోని మహిళలు ప్రమాదవశాత్తు మరణిస్తే ప్రమాద బీమా పథకం కింద నామినీ కు 10 లక్షల రూపాయలు అందించడం జరుగుతుందని అన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలు తీసుకున్న మహిళ సహజంగా మరణిస్తే గరిష్టంగా 2 లక్షల రూపాయల వరకు ఆ రుణాలు చెల్లించేలా లోన్ బీమా ఉంటుందని అన్నారు. ప్రమాదంలో ఒకవేళ మహిళకు శాశ్వత అంగవైకల్యం 50 శాతం పైగా ఏర్పడితే 5 లక్షల రూపాయల వరకు బీమా వస్తుందని కలెక్టర్ తెలిపారు.మహిళా సభ్యుల సహజ మరణాలు మంథని నియోజకవర్గం పరిధిలో 18, పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలో 42, రామగుండం నియోజకవర్గ పరిధిలో 16, ధర్మారం మండల పరిధిలో 7 జరిగాయని, ప్రమాదవశాత్తు మరణాలు మంథనిలో 1, పెద్దపల్లిలో 4, రామగుండంలో 1 జరిగాయని కలెక్టర్ తెలిపారు.మన పెద్దపల్లి జిల్లాలో ఇప్పటివరకు రుణాలు తీసుకున్న 85 మంది మహిళలు సహజంగా మరణిస్తే లోన్ బీమా కింద వారి రుణాలు 79 లక్షల 96 వేల 861 రూపాయలను బీమా సొమ్ముతో చెల్లించామని తెలిపారు. ప్రమాదవశాత్తు మరణించిన 6 మహిళా సభ్యుల నామినీలకు 10 లక్షల రూపాయల చొప్పున మొత్తం 60 లక్షల రూపాయలు బీమా సొమ్ము చెల్లించామని అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు సహజ ప్రమాదవశాత్తు మరణాలు కలిపి 91 మంది మహిళ సంఘ సభ్యులు మరణిస్తే వారికి లోన్ బీమా ప్రమాద బీమా పథకం క్రింద కోటి 39 లక్షలు 96 వేల 861 రూపాయల చెల్లింపు చేశామని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడమే ప్రభుత్వ లక్ష్యం



## ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

**ప్రజాపక్షం/శంకరపట్నం:** ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. గురువారం శంకరపట్నం మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ హౌసింగ్ ఆయన ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇల్లు లేని కడుపేదలు నిరుపేదలకే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామన్నారు. ఈ పథకాన్ని గతంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరా గాంధీ ప్రారంభించారని గుర్తు చేశారు. పేదవారికి ఇల్లు ఆత్మరక్షణ గౌరవమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ముందుకు తీసుకుపోవడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో పదేళ్లలో ఒక్క ఇల్లు సైతం కట్టించని నాయకులు ఇష్టారీతిన మాట్లాడుతున్నారని మండిపడ్డారు. భూములు కబ్జాలు చేసుకున్నారని ఆరోపించారు. రోడ్లు ద్వంసం చేసి కబ్జాలు చేసి అమ్ముకున్నారని నిరూపిస్తామన్నారు. వారిని జైల్లో పెట్టించడం ఖాయమన్నారు. బురదజల్లే ప్రయత్నం మానుకోవాలని హితవు పలికారు. నియోజకవర్గంలో పార్టీలకతీతంగా 500 మందికి పైగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశామన్నారు. కార్యక్రమంలో ఎంపిడివో కృష్ణ ప్రసాద్, తహసీల్దార్ సురేఖ, బత్తిని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, కొత్తగట్టు ఆలయ కమిటీ చైర్మన్ కోరం రాజిరెడ్డి, మాజీ చైర్మన్ ఉప్పుగళ్ల మల్లారెడ్డి, పార్టీ నాయకులు గట్టు తిరుపతి గౌడ్, సదానందం గౌడ్ తదితరులున్నారు. అనంతరం మండల కేంద్రంలో శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో నూతనంగా నిర్మించబోయే ముఖద్వారానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ముఖద్వార నిర్మాణ దాతలు తాండ్ర నిర్మల, శంకర్ బాబులను ఎమ్మెల్యే, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి శాలువాతో సన్మానించారు.

# ఖర్గే బహిరంగ సభకు కలిసికట్టుగా తరలివెళ్దాం

## సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**ప్రజాపక్షం/కరీంనగర్:** అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే పాల్గొనే బహిరంగ సభకు కార్యకర్తలు భారీగా తరలి రావాలని సుడా చైర్మన్ పిలుపునిచ్చారు. నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశానికి సెల్స్ అధ్యక్షులు, డివిజన్ల అధ్యక్షులు, సీనియర్ నాయకులు హాజరయ్యారు. ఈ సంధర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులంతా కలిసికట్టుగా ఈ బహిరంగ సభకు తరలివెళ్లాలని , నాయకులు ఇచ్చిన సందేశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అందరూ కలిసి జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నుంచే తరలి వెళ్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎండి తాజ్, కొరివి అరుణ్ కుమార్. శ్రావన్ నాయక్, సమద్ నవాబ్, సాయిని తిరుపతి, కాంరెడ్డి రాంరెడ్డి, పంజాల స్వామి గౌడ్, మూల జైపాల్, కల్వల రాంచందర్, ఎండి చాంద్, నేహాల్, రమణారెడ్డి, మేకల నర్సయ్య, దండి రవీందర్, వరాల నర్సింగం తదితరులున్నారు.



# పోగొట్టుకున్న ఫోన్ అప్పగించిన పోలీసులు



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** ఆధునిక సాంకేతి పరిజ్ఞానాన్ని ఉపయోగించి పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను కనుగొని కరీంనగర్ రూరల్ పోలీసులు బాధితుడికి అందజేసి తమ సేవానిరతిని చాటుకున్నారు. సప్తగిరి కాలనీకి చెందిన అబ్బుల్ రెహమాన్ తన మోటో ఎడ్జ్ ఫోన్‌ను 2024 సెప్టెంబర్ 2న నగునూర్‌లో పోగొట్టుకున్నారు. వెంటనే ఆయన రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదీ స్వీకరించిన రూరల్ పోలీసులు సిఈఐఆర్ టెక్నాలజీని ఉపయోగించి ఫోన్ ఆచూకీని గుర్తించేందుకు కృషి చేశారు. ఈ టెక్నాలజీ సహాయంతో పోగొట్టుకున్న ఫోన్ కాశ్మీర్‌గడ్డలో ఉన్నట్లు గుర్తించారు. ఫోన్ ఉన్న ప్రదేశాన్ని పక్కాగా గుర్తించిన పోలీసులు దానిని తిరిగి పొందేందుకు అవసరమైన చర్యలు చేపట్టారు. గురువారం రూరల్ సిఐ నిరంజన్ రెడ్డి పోగొట్టుకున్న ఆ మోటోఎడ్జ్ ఫోన్‌ను దాని యజమాని అబ్దుల్ రెహమాన్‌కు తిరిగి అప్పగించారు. తన ఫోన్ తిరిగి లభించినందుకు రెహమాన్ పోలీసులకు కృతజతలు తెలియజేశారు. ఈ ఫోన్‌ను ట్రేస్ చేయడంలో విశేష కృషి చేసిన కానిస్టేబుల్ విశ్వతేజను సిఐ నిరంజన్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

## 7న ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించాలి

**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** ఇల్లందకుంట మండల కేంద్రంలో ఎంఆర్‌పిఎస్ మండల ఇంచార్జి ఎర్ర ఆదిత్య మాదిగ ఆద్వర్యంలో ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జులై 7న 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు , జెండా ఆవిష్కరణ కమిటీల నిర్మాణం , మందకృష్ణ జన్మదిన వేడుకలు విజయవంతం చేయాలని జిల్లా ఇంచార్జి మంద రాజు పిలుపునిచ్చారు. ఈ సంధర్బంగా ఇల్లందకుంట మండల ఎంఆర్‌పిఎస్ కన్వీనర్‌గా కనగర్తి గ్రామానికి చెందిన రామంచ సంపత్ మాదిగను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అతిథులుగా కో ఇంచార్జిలు కొమ్ము శేఖర్, రామంచ భరత్, ఎంఎస్‌పి మండల అధ్యక్షుడు గుండ్ల గణపతి, వీణవంక మండల నాయకుడు మిట్టపల్లి రాజేష్, దళిత సంఘ నాయకులు రామ్ చంద్ర మౌళి, గురుకుంట్ల మధు, మేకల రవీందర్, రామంచ నరేప్రేణి, గుంట్ల రవి తదితరులున్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ

**ప్రజాపక్షం/శంకరపట్నం:** శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామంలో మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య ఆద్వర్యంలో మాజీ జడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్ ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ప్రొసీడింగ్స్ పత్రాలు పంపిణీ చేశారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తుందన్నారు. మంజూరైన ప్రతి ఒక్కరూ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఎంపి నిధులతో బోరు బావి నిర్మాణం

**ప్రజాపక్షం / మల్లాపూర్ :** బిఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడు కె ఆర్ సురేష్ రెడ్డి నిధులతో నూతనంగా ఏర్పాటు చేసే బోరుబావినిర్మానానికి కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ గురువారం శంఖుస్థాపన చేశారు. మండలంలోని చిట్టాపూర్ గ్రామంలోనీ రజక సంఘం భవనం వద్ద ఒక లక్ష 50 వేల రూపాయలతో బోర్ బావి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. అనంతరం ఎమ్మెల్యేను రజక సంఘం సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి సంధి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ శరత్, నాయకులు బోడ రాజశేఖర్, సతీష్ హరీష్, తదితరులు ఉన్నారు.

## ప్రతిరోజు పల్లె దవాఖానలో వైద్య సేవలు



**ప్రజాపక్షం/రామడుగు:** దేశరాజుపల్లి గ్రామంలోని పల్లె దవాఖానకు ప్రతి రోజు ప్రతిమ హాస్పిటల్‌కు సంబంధించిన డాక్టర్లు గైనకాలజిస్ట్, ఆర్థో, జనరల్ ఫిజీషియన్ ఇతర విభాగాలకు చెందిన ప్రొఫెసర్ల ద్వారా నిత్యం పల్లె దవాఖానలో వైద్య పరీక్షలు నిర్వహించతలపెట్టారు. ఈ క్రమంలో గురువారం మాజీ ఎంపిపి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జవ్వాజి హరీష్, మాజీ సర్పంచ్ కోల రమేష్, బొమ్మరవేణి తిరుపతిలు గురువారం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన పేదవాడికి విద్య వైద్యం అందివ్వాలనే ధృఢ సంకల్పంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా దేశరాజ్‌పల్లి గ్రామాన్ని ఎంపిక చేసినందుకు సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంలకు గ్రామస్తులు, నాయకులు ధన్యవాదాలు తెలియజేశారు. వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఏంఎంసి వైస్ చైర్మన్ పిండి సత్యం రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్, నేరెల్ల ఆంజనేయులు గౌడ్, ఎలుకపల్లి లచ్చయ్య, మాడుగుల రత్నాకర్ రెడ్డి, దొబ్బల ఎల్లేష్ కుమార్, వేణు, మనోహర్ రెడ్డి, సీఎల్ ప్రసాద్, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, గ్రామస్తులు, నాయకులున్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి




**ప్రజాపక్షం/జమ్మికుంట:** జమ్మికుంట మండలంలోని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గంగ్రపల్లి గ్రామంలో గల సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల విద్యాలయంలో హుజురాబాద్ డిప్యూటీ డిఎంహెచ్‌ఓ డాక్టర్ చందు ఆద్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. దగ్గు, జలుబు వంటి ఆరోగ్య సమస్యలున్న 21 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సంధర్బంగా విద్యాలయంలో బాలికలకు డాక్టర్ చందు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, రక్తహీనత వల్ల వచ్చే ఆరోగ్య సమస్యలు, సీజనల్ వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రతలను వివరించారు. పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ ఝాన్సీ, హెల్త్ ఎడ్యుకేటర్లు పంజాల ప్రతాప్ గౌడ్, మోహన్ రెడ్డి, ప్రిన్సిపాల్ ఇందిర, సూపర్‌వైజర్ కుసుమ కుమారి, పంచాయతీ సెక్రటరీ రాము, ఎఎన్‌ఎం మణి, ఆశా కార్యకర్తలు సంపూర్ణ, దీపిక, పుష్పలత తదితరులున్నారు.

## ఎక్కడి చెత్త.. అక్కడే..?



**ప్రజాపక్షం/ముత్తారం :** అసలే వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రాబల్యే ప్రమాదం పొంచి ఉన్నప్పటికీ ఇలాంటి సమయంలోనే గ్రామంలో పారిశుద్ధ్యం పడకేసింది. కొన్ని వీధుల్లో ఎక్కడి చెత్త అక్కడే దర్శనమిస్తోంది. ప్రత్యేక అధికారుల ఆదేశాలు జారీ చేస్తున్నప్పటికీ ఆ ఊరు గ్రామపంచాయతీ కార్యదర్శి మాత్రం అధికారుల మాటలను పట్టించుకోకుండా ఎవరైతే నాకేంటి అన్న చందంగా వ్యవహరిస్తున్న తీరు పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని హరిపురం గ్రామపంచాయతీ కార్యదర్శి తీరుపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ప్రత్యేక అధికారి ఆదేశాలను పట్టించుకోని కార్య-దర్శి :** ప్రత్యేక అధికారి ఆదేశాలు జారీ చేస్తున్నప్పటికీ గ్రామ పంచాయతీ కార్యదర్శి శులకు వారి మాటలను పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు ముత్తారం మండలం హరిపురం గ్రామంలోని ఏ వార్డులో చూసినప్పటికీ పారిశుద్ధ్యం పడకేసింది. కొన్ని వీధుల్లో మాత్రం అధ్వానంగా మురికి కాలువలు చెత్తా చెదారంతో నిండికపోయి ఎక్కడి చెత్త అక్కడే దర్శనమిస్తోంది. అత్యంత పకడ్బందీ వ్యవస్థ ఉన్నప్పటికీ అధికారుల పర్యవేక్షణ లోపం గ్రామస్తులకు పాలిట శాపంగా మారింది. ప్రధాన రహదారులు మినహా మిగిలిన వార్డుల్లో చెత్త సేకరణ సరిగా జరగడం లేదు. ఇక మురికివాడల్లో పరిస్థితులు అత్యంత దుర్భరంగా ఉంటున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఇలాంటి కార్యదర్శులపై చర్యలు తీసుకొని గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## పేద విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



**ప్రజాపక్షం/జమ్మికుంట:** జమ్మికుంట మండలంలోని కోరపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న పిఎంకే ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పల్లె ప్రభాకర్ గౌడ్ ఆద్వర్యంలో పుస్తకాలు పంపిణీ చేశారు. పేద విధ్యార్థులకు ఆద్వర్యంలో అనేకమైన స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆపదలో ఉన్నవారికి అండగా మేమున్నామని అభయహస్తం అందిస్తున్నారని నిర్వాహకులు పేర్కొన్నారు. పేదలకు చేయూతనందిస్తున్న పిఎంకే ఫౌండేషన్ నిర్వాహకులను ప్రధానోపాధ్యాయులు దబ్బట రవీందర్ అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బలరాం నాయక్ , ఫౌండేషన్ నిర్వాహకులు పల్లెరవి గౌడ్, రంజిత్ కుమార్ గౌడ్, విద్యా కమిటీ చైర్మన్ గుండ్ల రాజు, బండారి శ్రీనివాస్, శ్రీనివాస్ యాదవ్‌తో పాటు తదితరులున్నారు.

## మడేలేశ్వర స్వామి ఆలయానికి రూపాదేవి ఫౌండేషన్ విరాళం

**ప్రజాపక్షం/రామడుగు:** మండల కేంద్రంలోని శ్రీమడేలేశ్వర స్వామి దేవాలయానికి పెయింటింగ్ ఖర్చుల నిమిత్తం మేడిపల్లి రూపాదేవి ఫౌండేషన్ ద్వారా రూ.10 వేల రూపాయల నగదును గోపాల్‌రావు పేట మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేణి తిరుమల గురువారం సంఘం సభ్యులకు అందజేశారు. ఈ నెల 16న జరగనున్న పట్నాల సంధర్బంగా ఈ నగదును అందజేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్, నాయకులు బొమ్మరవేణి తిరుపతి, మాజీ ఉపసర్పంచ్ వడ్లూరు రాజేందర్, ఎడవెల్లి రాజేశం, జమ్మికుంట లచ్చయ్య, ఎడవెల్లి మల్లేశం, రాగల్ల లక్ష్మయ్య, ఎడవెల్లి అంజయ్య, రాగల్ల అంజయ్య, రాహుల్, రామ్, లక్ష్మణ్ తదితరులున్నారు.

## కాంగ్రెస్ బహిరంగసభను విజయవంతం చేయండి

**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** హైదరాబాదులో జరిగే ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే వస్తున్నందున ఎల్‌బి స్టేడియంలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలె రామారావు పిలుపునిచ్చారు. 18 గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అనుబంధ సంఘాల అధ్యక్షులు రావాలని కోరారు. జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ కార్యక్రమంలో భాగంగా ఆత్మీయ సమ్మేళనంకు రావాలని, కాంగ్రెస్ చరిత్రలో గ్రామ అధ్యక్షులు కలవడం సువర్ణ అవకాశమని పేర్కొన్నారు. కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్తలు గొడిశాల పరమేషఫ్, చిరంజీవి, గోపాల్ రెడ్డి, శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సాయి ఆశ్రమంలో శృతి ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్ ప్రారంభం

**ప్రజాపక్షం/జమ్మికుంట:** జమ్మికుంట పట్టణంలోని మారుతినగర్‌లో గల సాయి మానసిక దివ్యాంగ విధ్యార్థుల ప్రత్యేక పాఠశాలకు పట్టణానికి చెందిన జడల ఐరన్ అండ్ హార్డ్‌వేర్ మర్చంట్ వ్యాపారి జడల భాస్కర్ రావు, అమెరికాలో ఉంటున్న జడల రవికుమార్‌లు వారికి ఉపయోగపడే రూ.1.50 లక్షల విలువైన పేపర్ ప్లేట్స్ మిషన్‌ను బహుకరించారు. ఈ మేరకు గురువారం పేపర్ ప్లేట్స్ మిషన్‌ను గురువారం జడల సందీప్ కుమార్ వారి సతీమణి శ్రీజ ప్రారంభించి మాట్లాడారు. ఈ ఆశ్రమాని అండదండగా ఉంటూ సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. పాఠశాల వ్యవస్థాపకుడు సూత్రపు బుచ్చి రాములు ,పేరెంట్స్ కమిటీ జాయింట్ సెక్రటరీ మహమూద్ పాషా, కోశాధికారి శాంతాదేవి, కమిటీ సభ్యులు పొనగంటి మల్లయ్య, నయన కంటి దవాఖానా డాక్టర్ సురేష్ బాబు, జగదీశ్వర్‌లు పాల్గొన్నారు.

# ప్రైవేటు ఆసుపత్రులకు ధీ టుగా ప్రభుత్వ ఆసుపత్రి

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సేవలల్లో అగ్రగామిగా నిలుస్తుందని పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ శ్రీ కోయ హర్ష అన్నారు.క్లిష్టమైన సర్జరీలను విజయవంతంగా జిల్లా ఆసుపత్రిలో నిర్వహించినందుకు గాను వైద్య బృందాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందిస్తూ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. 31 సంవత్సరాల మహిళ పోతుల స్రవంతి గత కొంత కాలంగా గ్లాడ్ బ్లాడర్ లో స్టోన్స్ తో కడుపు నొప్పి, వాంతులు లాంటి సమస్యలతో బాధ పడుతుంది. పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో లాప్రో స్కోపిక్ ద్వారా గ్లాడ్ బ్లాడర్ సర్జరీ లు నిర్వహిస్తున్నారని తెలుసుకోని, మూడు రోజుల క్రితం జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. శ్రీధర్ నం సంప్రదించారు .ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంటనే స్పందించి అవసరమైన రక్త పరీక్షలు, స్కానింగ్, 2డి ఎకో లాంటి పరీక్షలు నిర్వహించి పేషెంట్ ను అడ్మిట్ చేసుకొని, గురువారం విజయవంతంగా లాప్రో స్కోపిక్ సర్జరీ చేయడం జరిగింది. ఇలాంటి కార్పొరేట్ సర్జరీ లు పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించడం వల్ల పెద్దపల్లి లో ని పేద ప్రజలకు చాలా ఉపయోగకరంగా వుంది అని పేషెంట్ బంధువులు సంతృప్తి వ్యక్తం చేసారు.



అదే విధంగా పెద్దపల్లిలో ఉండే 36 సంవత్సరాల గడ్డం కవిత,గర్భ సంచిలో గడ్డలతో తీవ్ర రక్త స్రావంతో గత కొంత కాలంగా బాధ పడుతున్నది. ఇట్టి పేషెంట్ డా. అనసూయ, డా. శ్రీధర్ లను సంప్రదించగా వారు వెంటనే స్పందించి సదరు పేషెంట్ ను అడ్మిట్ చేసుకొని స్కానింగ్, 2 డి ఎకో, రక్త పరీక్షలు చేశారు. సదరు మహిళకు గతంలో మూడు పెద్ద ఆపరేషన్ లు జరిగినాయి. ఇలాంటి పేషెంట్ కు 4వ ఆపరేషన్ చేసినప్పుడు పేగులు, మూత్రాశయం గర్భ సంచికి అత్తుకొని ఉండడం వలన ఈ నాలుగో ఆపరేషన్ సంక్లిష్టంగా ఉంటుంది. ఈ పేషెంట్ కు డా. అనసూయ, డా. స్వాతి, డా. శ్రీధర్ వైద్యం బృందం ఈ సర్జరీ ని విజయవంతంగా నిర్వహించడం జరిగింది.జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేసుకున్న నవ జాత శిశు కేంద్రం లో ఈ రోజె పది మంది నవ జాత శిశువు లు చికిత్స పొందుతున్నారు. దీనిలో ఒక శిశువు కు సి పాప్ ద్వారా కృత్రిమ శ్వాస అందించడం కూడా జరుగుతుంది. ఇలాంటి అన్ని రకాల వైద్య సేవలు పెద్దపల్లి జిల్లా ప్రజలు వినియోగించు కోగలరని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## వట్టెంల గ్రామంలో టీబీ ముక్త్ భారత్ కార్యక్రమం

**ప్రజాపక్షం/ వేములవాడ రూరల్:** వేములవాడ రూరల్ మండలం వట్టెముల గ్రామ పంచాయతీ ఆవరణలో టీబీ నివారణ లక్ష్యంగా టీబీ ముక్త్ భారత్ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టెముల సబ్ సెంటర్ పరిధి లోని ఫాజుల్ నగర్, తుర్కాశి నగర్ గ్రామాల నుండి మొత్తం 72 మందికి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించగా, 9 మందిలో తెమడ లక్షణాలు గుర్తించబడ్డాయి. అదే విధంగా, మరింత వైద్య పరీక్షల నిమిత్తం 16 మందిని వేములవాడ ఏరియా ఆసుపత్రికి ఎక్స్రే కోసం పంపించారు. ఇది టీబీ తొలిదశలోనే గుర్తించి, తగిన చికిత్స అందించేందుకు చర్యలుగా వైద్య శాఖ చేపట్టిన చర్యల్లో భాగం. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు గంగం రాజు, సెక్టార్ సూపర్వైజర్ రాజయ్య, సీనియర్ టీబీ సూపర్వైజర్ గంగాధర్, ఎంఎల్హెచ్పీ ప్రసూన, ఏఎన్ఎంలు లత, రిబికతో పాటు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. అధికారుల మాటల్లో, టీబీ నిర్మూలన కోసం సమిష్టిగా కృషి చేయాలని, ప్రజలు ఆరోగ్య పరీక్షల విషయంలో ముందుండాలనిపిలుపు నిచ్చారు.

## వర్షాకాల దృష్ట్యా పకడ్బందీగా పారిశుద్ధ్యం నిర్వహించాలి

**ప్రజాపక్షం/కోరుట:** వర్షాకాల దృష్ట్యా ప్రత్యేక పారిశుద్ధ్యంపై దృష్టి పెట్టాలని కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీంధర్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా జగిత్యాల జిల్లా కోరుట్ల పురపాలక సంఘంలో కమిషనర్ రవీంధర్ రివ్యూ సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ రవీంధర్ మాట్లాడుతూ ప్రజలకి తడి చెత్త పొడి చెత్త , హానికరమైన చెత్త గురించి అవగాహన కల్పించి హోమ్ కంపోస్టింగ్ 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం గల ప్లాస్టిక్ వాడకం నిషేదం పై వారు ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు.

వర్షపు నీరు ఆగిన గుంతలని గుర్తించి, భవన నిర్మాణాల నుంచి వచ్చే వ్యర్థాలతో పూడ్చాలని సూచించారు. పలు వార్డుల్లో పారిశుద్ధ్య పనులను కమిషనర్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, ఏఈ అరుణ్కుమార్, లక్ష్మీ , టీ పిస్ రమ్య, ఆర్ఐ క్రాంతి, సానిటరీ ఇన్స్ఫెక్టార్ రాజేంద్రప్రసాద్, వార్డు ఆఫీసర్లు , మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రెఫెరల్ కేసులు తగ్గించేందుకు పటిష్ట చర్యలు

**ప్రజాపక్షం/మంథని/ముత్తారం :** రెఫెరల్ కేసులు తగ్గించేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని, క్లిష్టమైన కేసులు మినహా ఎటువంటి కేసులను ఇతర ఆసుపత్రులకు రిఫర్ చేయకుండా స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ అన్నారు.గురువారం జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ మంథని సామాజిక ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూగత వారం మంత్రి శ్రీధర్ బాబు రివ్యూ మీటింగ్ లో మంథని సామాజిక ఆసుపత్రి నుండి రిఫరల్స్ ఎక్కువగా చేస్తున్నారని, వైద్యులు సకాలంలో స్పందించడం లేదని, ఇటువంటి లోపాలను సరి చేయాలనీ మంత్రి ఆదేశించారని అన్నారు. మంత్రి ఆదేశాల మేరకు మంథని లోని సామాజిక ఆసుపత్రి, ఎంసిహెచ్ రెండు ఆసుపత్రులలో బయోమెట్రిక్ పరికరాలు, సి సి కెమెరాలు ఏర్పాటు చేశామని అన్నారు. కలెక్టర్ సూచనల మేరకు పార్టీషన్ ద్వారా ఓ పి గదులను పెంచి పేషెంట్ యొక్క గొప్యతను కాపాడేవిదంగా చర్యలు చేపడుతామని తెలిపారు. ఈ పర్యటనలో డి.సి.హెచ్.ఎస్ వెంట డా. రాజశేఖర్, సీనియర్ అసిస్టెంట్ సామంత్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## కచ్చితమైన సమాచారం సేకరించాలి



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** ఓటర్లకు సంబంధించిన ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించాలని పెద్దపల్లి ఆర్డీవో బూత్ స్థాయి అధికారులకు సూచించారు. గురువారం కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన బిఎల్వోలకు ఒకరోజు శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ బిఎల్వోలకు కేటాయించిన ఏరియాలో ఇంటింటి సర్వే నిర్వహించి, కొత్త ఓటర్లను నమోదు చేయాలన్నారు. మరణించిన వారి వివరాలను తొలగించాలని, అవసరమైన సవరణలు చేసి, కచ్చితత్వంతో కూడిన ఓటర్ల జాబితాను తయారు చేయాలని ఆయన కోరారు. అనంతరం తాహసిల్దార్ పుల్లూరు జగదీశ్వర రావు మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ నిబంధనల మేరకు బిఎల్వోలు పనిచేయాలని, పారదర్శకంగా ఓటర్ల నమోదును చేపట్టాలన్నారు. ఇందులో ఈర్ల సమ్మయ్య మాస్టర్ ట్రైనర్ గా వ్యవహరించారు. బిఎల్వోల విధులు, బాధ్యతలు, ఫారం 6, 6ఎ, 7, 8 లతో పాటు ఇతర పలు అంశాలపై మాస్టర్ ట్రైనర్ ఈర్ల సమ్మయ్య బిఎల్ఓలకు అవగాహన కల్పించారు. బిఎల్వోల చేత రోల్ ప్లే చేయించారు. కార్యక్రమంలో తహసిల్దార్ జగదీశ్వరరావు, మాస్టర్ ట్రైనర్ ఈర్ల సమ్మయ్య, నాయక్ తహసిల్దార్ జి.శంకర్, రెవెన్యూ అధికారులు వజాహత్ అలీ, నిహారిక, అన్వర్, టి.రాజయ్య, బి. వెంకటేష్, ఎండి అజీముద్దీన్, మండలంలోని బిఎల్వోలు, పలువురు పాల్గొన్నారు.

## వార్డుల్లోని సమస్యలను గుర్తించి పరిష్కరించండి



**ప్రజాపక్షం/సుల్తానాబాద్:** సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి పరిష్కరించాలని సుల్తానాబాద్ బిజెపి నాయకులు నూతన మున్సిపల్ కమిషనర్ రమేష్ ను కోరారు. సుల్తానాబాద్ మున్సిపాలిటీ కమీషనర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన టీ.రమేష్ ను గురువారం సుల్తానాబాద్ మున్సిపాలిటీ బిజెపి నాయకులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. సుల్తానాబాద్ మున్సిపాలిటీలోని పలు వార్డ్ లలోని సమస్యలను కమీషనర్ దృష్టికి తీసుకెళ్లారు. వానకాలం కావడం వలన ప్రజలకు కలిగే సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని ప్రజలందరికీ ప్రతిరోజు అందుబాటులో ఉండి మున్సిపాలిటీలోని అన్ని వార్డ్ లను పరిశుభ్రంగా ఉంచాలి అని కమీషనర్ కోరమన్నారు . ఈ సన్మాన కార్యక్రమములో సుల్తానాబాద్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు, ఓబీసీ జిల్లా కార్యదర్శి చిట్టవేని సదయ్య, ఉపాధ్యక్షులు ఎనగందుల సతీష్, గజభింకర్ పవన్, ప్రధాన కార్యదర్శి కందునూరి కుమార్, కార్యదర్శి వేముల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం నియోజకవర్గం ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిలాలి



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి:** రామగుండం నియోజకవర్గం ప్రజలంతా సుఖసంతోషాలతో వర్దిలాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అమ్మవారిని వేడుకున్నారు. శ్రీ వారాహి నవరాత్రుల సందర్భంగా గురువారం రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ తమ నివాసంలో శ్రీ వారాహి హోమం నిర్వహించారు. అమ్మవారి ఆశీర్వాదం ప్రజలందరిపై ఉండాలని ప్రతి ఒక్కరిని చల్లగా చూడాలన్నారు.

## ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలి ఏఈవో రవితేజ

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** ప్రతి ఒక్క రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలని ఏఈఓ రవితేజ రైతులను కోరారు. గురువారం మండలంలోని రేగడి మద్దకుంట క్లస్టర్ లోని గ్రామాలైనా అల్లిపూర్ ,మియాపూర్, చిన్న బొంకూర్ రేగడి మద్దికుంట లో వానకాలం రైతు రుణమాఫీ అయిన లబ్ధిదారుల వివరాలతో కూడిన ఫ్లెక్సీలు,ప్రాథమిక వ్యవసాయ కార్యాలయం ఆవరణలో గ్రామపంచాయతీ కార్యాలయం, ప్రధాన చౌరస్తాల వద్ద ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ప్రచురణ నిమిత్తం ఏర్పాటు చేశామన్నారు ఫార్మర్ రిజిస్ట్రీ లో తమ పేర్లను నమోదు చేసుకొని రైతులు నమోదు చేసుకోవాలని రాబోయే రోజుల్లో కేంద్ర ప్రభుత్వ పథకాలకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఐడినే కీలకమని ఈ సందర్భంగా ఏ ఈ ఓ రవితేజ రైతులకు సూచించారు.

## బదిలీపై వెళ్తున్న కెడిసిసి బ్యాంక్ మేనేజర్ సాయికుమార్‌ను సన్మానించిన ప్యాక్స్ పాలకవర్గం

**ప్రజాపక్షం/ వేములవాడ:** వేములవాడ పట్టణ కేడీసీసీ బ్యాంకు మేనేజర్ సాయి కుమార్ బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో పవన్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనకు కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్, పాక్స్ ఛైర్మెన్ ఏనుగు తిరుపతి రెడ్డి ప్రాథమిక సహకార సంఘం పాలకవర్గం ఆధ్వర్యంలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి చిత్రపటం అందజేసి, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ప్యాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ మేనేజర్ సాయికుమార్ చేసిన సేవలను కొనియాడారు. వినియోగదారులకు ఎంతగానో సేవలందించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు, తోట రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలు తనిఖీ

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయాధికారి ఏ. రాజ్ కుమార్ తనిఖీ చేశారు. షాపులో ఉన్న ఎరువుల బిల్ బుక్స్, రిజిస్టర్ ఈ పాస్ మిషన్‌లో అమ్మకాల వెరిఫై చేశారు. రైతులు కూడా తమకు అవసరం ఉన్నంతవరకే యూరియా కొనుగోలు చేయాలని సీజన్‌కు మొత్తం అవసరమైన యూరియాను ఒకేసారి కొనుగోలు చేయకుండా అవసరానికి తగినట్లు తీసుకుని సహకరించాలని కోరారు.

## సిఐకి సన్మానం

**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి:** జగిత్యాల పట్టణ సిఐగా బాధ్యతలు చేపట్టిన కరుణాకర్ ని కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం అధినేత గుండేటి రాజు మార్యదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ప్రజలతో మమేకమై శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని సిఐ కరుణాకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయుడు మండలోజు ప్రసాద్, వ్యాపారవేత్త రమేష్ రెడ్డి ఉన్నారు

# మండలానికో బిసి గురుకుల పాఠశాల ఏర్పాటు చేయాలి

ప్రజాపక్షం/గొల్లపల్లి: తెలంగాణ రాష్ట్రంలో 60 శాతం ,బీసీ విద్యార్థులను ఉన్నత చదువుల కోసం ప్రైవేట్ పాఠశాల,కళాశాలలో చదివించే ఆర్థిక స్థోమత లేక పిల్లలను మధ్యలోనే విద్యను మాన్పించి బతుకుదెరువు కోసం కూలి పనికి ,విదేశాలకు పంపిస్తున్నారు .ప్రభుత్వం బీసీల గురించి ఆలోచించి బీసీ విద్యార్థుల ఉన్నత చదువుల కోసం మండలానికి ఒక బిసి గురుకుల పాఠశాల ఏర్పాటు చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రచార కార్యదర్శి ఓరగంటి భార్గవ రామ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో భార్గవరామ్ మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు అవుతున్న ప్రభుత్వాలు అనగారిన వెనుకబడిన వర్గాల వారికి నేటికీ నాణ్యమైన విద్యను అందించడం లేదు.తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి మెజార్టీ ప్రజలైన బీసీల పిల్లలు విద్యాపరంగా పౌష్టికాహారం పరంగా బలమైన వారిగా తీర్చిదిద్దాలని బీసీ విద్యార్థులు చదువుకోవడానికి ఉచితంగా గురుకుల పాఠశాలలో సీట్లు కేటాయించాలని పరీక్షలే ప్రమాణికంగా తీసుకోకుండా ప్రతి బీసీ విద్యార్థికి చదువులు చెప్పించడంలో తెలంగాణ ప్రభుత్వం ముందుకు పోవాలని సూచించారు .బిసి గురుకుల పాఠశాలలోని హాస్టల్లో ఉండే విద్యార్థిని విద్యార్థులకు మంచి పౌష్టికరమైన ఆహారాన్ని అందించడానికి హాస్టల్ ను పర్యవేక్షించడానికి ప్రత్యేకమైన ఐఏఎస్ అధికారిని నియమించాలి.ఉన్నత చదువులు అందించడానికి మండలానికి ఒక గురుకుల పాఠశాల రాష్ట్రంలోని 119 నియోజకవర్ గాలలో నియోజకవర్గానికి ఒక కేజీ టు పీజీ పాఠశాల ఏర్పాటు చేయాలన్నారు .ప్రస్తుత విద్యా సంవత్సరంలో బీసీ గురుకులాల్లో ప్రవేశాలకు లక్షల సంఖ్యలో దరఖాస్తులు రాగా కేవలం వేలల్లో మాత్రమే సీట్లను భర్తీ చేశారని దీనివల్ల బిసి విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని దరఖాస్తు చేసిన ప్రతి విద్యార్థికి సీట్లు ప్రభుత్వాన్ని కోరారు. ఉపాధ్యాయులు బాధ్యతతో ప్రజలకు చేరువై వారి పిల్లలను ప్రభుత్వ విద్యకుపంపించే విధంగా ప్రజలను కార్యోన్ముఖముగా చేయవలసిన బాధ్యత ప్రభుత్వ ఉపాధ్యాయులపై ఉన్నది. రాష్ట్రంలోని అన్ని గురుకులాలకు పెండింగ్ లో ఉన్న 450 కోట్ల బిల్లు ,వెంటనే చెల్లించాలి బిసి గురుకులాలకు సంబంధించిన బడ్జెట్ పదివేల కోట్లు కేటాయించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## ప్రెస్ క్లబ్ మండల ప్రధాన కార్యదర్శికి సన్మానం



ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం: జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల టి యు డబ్ల్యు జే ఐ జె యు ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన నేమూరి ఏసురత్నం ను ఆయన మిత్రబృందం గురువారం డబ్బా గ్రామంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మిత్రులు మాట్లాడుతూ రత్నం మరెన్నో ఉత్తమ పదవులు పొందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు పుప్పాల నర్సయ్య, కంటం రమేష్, డబ్బా విడిసి చైర్మన్ జాన శంకర్, గోపి రాజేందర్, గుండు రమేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూక్య రాజేందర్, డాక్టర్ శ్రీధర్, దేవిలాల్, నేరెళ్ల సుభాష్ గౌడ్, రాదే శ్రీనివాస్, ఓల్లాడపు దేవన్న, తదితరులు పాల్గొన్నారు.

## వర్షానికి కూలిన ఇల్లు..తప్పిన ప్రమాదం..

ప్రజాపక్షం/సారంగాపూర్: రెండు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కొట్ల బి గ్రామం శాంతినగర్ కాలనీలో ఆదివాసుల తోర్మాడ్ బాలాజీ ఇల్లు గోడలు తడిసి కుప్పకూలింది.ప్రమాదాన్ని ముందుగానే కనిపెట్టిన కుటుంబ సభ్యులు ఇంటి నుండి బయటకు వచ్చి ప్రాణాలు కాపాడుకున్నారు.బిజెపి నాయకులు శ్రీకాంత్ రెడ్డి రెవెన్యూ అధికారులకు తెలుపగా ఆర్ఐ వెంకట నరసయ్య బాధితుల కూలిన ఇల్లుని పరిశీలించారు.ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి నష్టపరిహారం అందేలా చూస్తామని తెలిపారు.

## ఎంఎల్ఎ, మాజీ ఎంఎల్సిని కలిసిన టిడబ్ల్యుజెఎఫ్ నూతన కార్యవర్గం

ప్రజాపక్షం/జగిత్యాలటౌన్: జగిత్యాల పట్టణంలో నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా కార్యవర్గ సభ్యులు గురువారం జగిత్యాల ఎంఎల్ఎ డా.సంజయ్‌కుమార్‌కు మార్, మాజీ మంత్రివర్యులు తాటిపర్తి జీవన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా పాత్రికేయులు తామకు ఇండ్ల స్థలాలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పథకాలు మంజూర్ చేయాలని ఎంఎల్ఏను, మాజీ ఎంఎల్సీని కోరగా వారు సానుకూలంగా స్పందించారు. ఎంఎల్ఏ మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులందరికి ఎంఎల్ఏ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యుజెఎఫ్ అధ్యక్షులు సంజీవరాజు, కార్యదర్శి మెన్నేని రవీందర్‌రావు, ఉపాధ్యక్షులు రాగం రమేష్, ఉత్తం మహేష్, కాసం శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారి మేనెని శ్రీనివాస్‌రావు, స్టేట్ కౌన్సిల్ మెంబర్ రేణిగుంట శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి ఆనంతుల కాంతారావు, కార్యవర్గ సభ్యులు మాకు రాజలింగం, గుగ్గిల సత్యనారాయణ, ములకల రాజేష్, వేముల కృష్ణకుమార్ , ఎండీ ఆజం, కడలి మోహన్‌రావు, గోపని నరేందర్‌రావు, అట్లా నగేష్, కొప్పుల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ ఆత్మీయ సమ్మేళనానికి తరలిరండి

ప్రజాపక్షం/ముధోల్ : నేడు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో గ్రామ స్థాయి కాంగ్రెస్ అధ్యక్షులతో,కార్యకర్తలతో నిర్వహించే భారీ బహిరంగ సభకు తరలిరావాలని మండల అధ్యక్షుడు రావుల గంగారెడ్డి గురువారం ఒక ప్రకటనలో కోరారు.ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే,పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్,ఆధ్వర్యంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ లో భాగంగా రాష్ట్రంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులతో ఈ సమావేశం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో ముధోల్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి సంబంధించిన పార్టీ పదాధికారులు ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని విన్నవించారు.

## బాధిత కుటుంబాలకు నిశాంత్ రెడ్డి పరామర్శ



ప్రజాపక్షం/గొల్లపల్లి : జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలో, పలు బాధిత కుటుంబాలను మండల అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి ఏఎంసీ చైర్మన్ భీమ సంతోష్ తో కలిసి శనివారం పరామర్శించారు.దమ్మన్నపేట గ్రామానికి చెందిన బొలిశెట్టి లక్ష్మణ్ తండ్రి బొలిశెట్టి రాజయ్య, ఇటీవల అనారోగ్యంతో చనిపోగా వారి ఇంటికి వెళ్లి ఓదార్చారు. అనంతరం మండలంలోని వెనుగు మట్ల గ్రామంలో కొప్పుల సంజీవ్ అనారోగ్యంతో గల్ఫ్ లో మరణించగా వారి ఇంటికి వెళ్లి బాధితుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట కొండ్ర గంగారెడ్డి, రేవెల్ల సత్యనారాయణ గౌడ్, కొండ వెంకటేష్ గౌడ్, నేరెళ్ల మహేష్, రాజారావు, నేరెళ్ల దేవేందర్ గౌడ్ ,స్వామి లింగారెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి ,నక్క రాజయ్య ,రాజు రాజేందర్ ,రమేష్ ,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన చికిత్సకు ఆసుపత్రిలో చేర్పించిన ఎంఎల్సి ఎల్ రమణ

ప్రజాపక్షం/జగిత్యాలటౌన్: జగిత్యాల పట్టణానికి చెందిన పులి నిర్మల బ్రెయిన్ స్ట్రోక్, పక్షవాతంతో జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో గురువారం జాయిన్ కాగా వారి భర్త పులి పరశురామ్ దుబాయిలో కూలి పనిచేసుకుంటూ జీవిస్తున్నారు. కానీ తాన భార్య ఆకస్మాత్తుగా అనారోగ్యంతో ఆసుపత్రిలో జాయిన్ అయిందని తెలియగా దుబాయి నుండి వాట్సాప్ ద్వారా ఎంఎల్సి ఎల్ రమణ కి విషయం తెలుపగా , ఎంఎల్సి వెంటనే స్పందించి స్థానిక ఆసుపత్రి డాక్టర్ తోని వెంటనే ఫోన్‌లో మాట్లాడి పేషెంట్‌కు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.

## జీవన్‌రెడ్డిని కలిసిన నూతన దుబ్బరాజన్న కమిటీ

ప్రజాపక్షం/సారంగపూర్: జగిత్యాల జిల్లా సారంగపూర్ మండలం పెంబట్ల గ్రామంలోని శ్రీ దుబ్బరాజేశ్వర స్వామి దేవాలయం నూతన కమిటీ సభ్యులు మాజీ మంత్రి తాటిపర్తి జీవన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి నూతనంగా నియామకమైన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. జీవన్‌రెడ్డిని కలిసిన వారిలో దేవాదాయ కమిటీ సభ్యులు కొండ్ర రామచంద్రరెడ్డి, వాసం శ్రీనివాస్, ఉరుమండ్ల పోషాలు, రంగు శంకర్, పంగ కిష్టయ్య, మతలపురం శంకర్, పిస్సం సత్యం, కొలపాక రవి, సుర సత్యనారాయణరెడ్డి, మానుక గంగవ్వ , తదితరులు ఉన్నారు.

## పెంచిన ఆర్టీసీ చార్జీలు తగ్గించాలి

ప్రజాపక్షం/నేరడిగొండ: రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల పెంచిన ఆర్టీసీ బస్సు చార్జీలను వెంటనే తగ్గించాలని బిఆర్ఎస్ బోథ్ నియోజకవర్గ సోషల్ మీడియా నాయకులు మజార్,గురువారం విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటివరకు ప్రభుత్వం ఏర్పడి సంవత్సరన్నర కాలం జరుగుతుంది.ఎక్కడ డీజిల్ పెట్రోల్ ధరలు పెరగలేదు కానీ ఆర్టీసీ చార్జీలు అమాంతంగా అడ్డు అదుపు లేకుండా పెంచడం జరిగిందని అన్నారు.మహాలక్ష్మి భారాన్ని మగవాళ్లపై పడే విధంగా చార్జీలు పెంచడాన్ని ఏమనుకోవాలో ప్రభుత్వం ఆలోచించుకోవాలి. మహాలక్ష్మి పథకం పేరుకే గాని ఆచరణలో కనబడతలేదని ఈ రకంగా ఉన్నట్లయితే ఆర్టీసీ నిర్వీర్యానికి ప్రభుత్వమే కారణమవుతుందని ఎద్దేవా చేశారు. ఈ చార్జీల పై పునర్ ఆలోచించకపోతే ప్రయాణించే మగవాళ్లు కూడా ప్రైవేట్ వాహనాలను వాడే ప్రమాదం ఉందని ఆర్టీసీకి వచ్చే ఆదాయాన్ని తగ్గించేవారు అవుతారని అన్నారు.

## దేశవ్యాప్త వేద పండిత విద్యార్థులు పరీక్షల ప్రారంభం



ప్రజాపక్షం/ వేములవాడ: శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ రాజరాజేశ్వర వేద ఆగమ సంస్కృత విద్యాలయ ట్రస్ట్ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా మొట్టమొదటి సరిగా నిర్వహిస్తున్న శ్రీ పార్వతీ రాజరాజేశ్వర అఖిల భారత వేద శాస్త్ర స్మార్త ఆగమ విద్వత్ సదస్సు. విద్వత్ సదస్సు లో భాగంగా వేద పండితులకు చతుర్వేద స్మార్త పరీక్షలు. హాజరు కానున్న దేశవ్యాప్త వేద పండిత విద్యార్థులు పరీక్షల ప్రారంభం కోసం ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, తుని పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామి మరియు ఆలయ ఈఓ రాధ భాయి, శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామి, విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వేద పండిత విద్యార్థులకు నిర్వహించే చతుర్వేద స్మార్త పరీక్షలు తెలంగాణ రాష్ట్రంలో వేములవాడ లో ఏర్పాటు చేయడం అభినందనీయం. తుని పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామి కి ఈ ప్రాంత ప్రజల తరపున స్వాగతం పలుకుతున్న. నేడు సుదినంగా భావిస్తున్నాం. నాలుగు వేదాలు చదివే పాఠశాల ఒక్క వేములవాడలోనే ఉంది. వేద పండితులకు జాతీయ స్థాయిలో నిర్వహించే పరీక్షలు శ్రీ రాజరాజేశ్వర స్వామి సన్నిధిలో నిర్వహించడం అభినందనీయం. ఇదివరకు తిరుమల తిరుపతి లో నిర్వహించే పరీక్షలు నేడు రాజన్న సన్నిధిలో నిర్వహించి వారికి పట్టాలు పంపిణీ చేయడం మన ప్రాంత అదృష్టం.ఇందుకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కు ధన్యవాదాలు. భారతదేశం సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక. స్వామి మాట్లాడుతూ శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం ప్రముఖ పుణ్య క్షేత్రంగా విరాజిల్లు తుంది.చాలా సార్లు ఆ స్వామి వారిని దర్శించుకు వడం జరిగింది. ఆలయానికి చాలా ప్రాచీన ప్రాముఖ్యత కలిగి ఉంది.ప్రభుత్వం తలపెట్టిన రాజన్న ఆలయ విస్తరణ ఎలాంటి ఆటంకం లేకుండా విప్ ఆది శ్రీనివాస్ నాయకత్వంలో జరుగాలి.స్వామి వారి దర్శనం కోసం వచ్చే భక్తులకు మెరుగైన వసతులు, దర్శన భాగ్యం కల్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నందుకు అభినందనలు తెలిపారు.

## గ్రామ పంచాయతీ అనుమతులతో ఇంటి నిర్మాణాలు చేపట్టాలి..

ప్రజాపక్షం/ముధోల్ : గ్రామపంచాయతీ అనుమతితోనే కొత్త ఇంటి నిర్మాణాలు చేపట్టాలని నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నిర్మాణాలపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని పంచాయతీ కార్యదర్శి అన్వర్ అలీ హెచ్చరించారు.మండల కేంద్రమైన ముధోల్ లోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గ్రామంలో నూతనంగా నిర్మాణాలు చేపడుతున్న వారు విధిగా సరైన పత్రాలతో అనుమతి కొరకు దరఖాస్తు చేయాలని సూచించారు.అనంతరం క్షేత్రస్థాయిలో పరిశీలించి అనుమతి ఇచ్చిన తర్వాతనే ఇంటి నిర్మాణాలను ప్రారంభించాలని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ అనుమతి లేని నిర్మాణాలు చేపడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని వాటిని గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఇప్పటికే తమ సిబ్బంది వార్డుల వారీగా అనుమతి లేని నిర్మాణాలను గుర్తించి జాబితాను సైతం సిద్ధం చేసినట్లు తెలిపారు.అదేవిధంగా గ్రామపంచాయతీకి విధిగా ఇంటి పన్ను సైతం చెల్లిస్తూ గ్రామాభివృద్ధి లో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# స్థానిక ఎన్నికలకు ఆమ్ ఆద్మీ పార్టీ సిద్ధం



ప్రజాపక్షం/నిర్మల్‌టౌన్ : త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) సన్నద్ధమవుతోందని ఈ మేరకు నిర్మల్ పట్టణంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు సయ్యద్ హైదర్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పార్టీ కార్యకర్తలు,విద్యార్థి,యువజన,మైనార్టీ విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సయ్యద్ హైదర్ మాట్లాడుతూ,పార్టీలో అందరి సలహాలు,సూచనలు స్వీకరించి భవిష్యత్తు కార్యకలాపాలను రూపొందించనున్నట్లు తెలిపారు.గ్రామాలకు సర్పంచ్‌లు లేక పోవడం వల్ల అభివృద్ధి కుంటుపడిందని ఆవేదన వ్యక్తం చేశారు. హైకోర్టు జోక్యంతో సెప్టెంబర్ 30లోగా స్థానిక ఎన్నికలు నిర్వహించాలని గుర్తు చేశారు.స్థానిక ఎన్నికల్లో పార్టీ తరఫున పోటీ చేసే అభ్యర్థులకు సంపూర్ణ మద్దతు ఉంటుందని,వారిని గెలిపించుకునే బాధ్యత తనదని సయ్యద్ హైదర్ స్పష్టం చేశారు.ఇప్పటికే అనేకమంది బీఫారం కోసం తమను సంప్రదిస్తున్నారని ఆయన వెల్లడించారు.ప్రజల కోసం పని చేసే,ప్రజల పక్షాన నిలబడే అభ్యర్థులను గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు అనేక హామీలు ఇచ్చిందని,అయితే ఇప్పుడు వాటి ఊసే లేదని ఆయన విమర్శించారు.ఇకనైనా కాంగ్రెస్ తమ వైఖరి మార్చుకుని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో జిల్లావ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్,అబ్దుల్ సాదిక్,వినోద్ కుమార్,అబ్దుల్ వహీద్,ఇమ్రాన్,అబ్దుల్ రఫ్,చాత్ర యువ సంఘర్ష సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శీతాల్కర్ అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## మినీ ట్యాంక్ బండ్‌కు ప్రహరీగోడ పూర్తి

ప్రజాపక్షం / సిర్పూర్ టి : మినీ ట్యాంక్ బండ్ వద్ద భద్రతా లోపాలు ఉండటంతో, సందర్శకుల రక్షణకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఏర్పడిందని, అందుకే బుద్ధ కమిటీల పర్యవేక్షణలో ప్రహరీ నిర్మాణం చేపట్టినట్లు బుద్ధ ప్రచార కమిటీ అధ్యక్షుడు దుర్గం విక్రమ్ తెలిపారు. ఈ నిర్మాణ పనులు బుద్ధ కమిటీల పటిష్ట పర్యవేక్షణలో పూర్తియ్యాయని, సిర్పూర్ టి మండలంలోని మినీ ట్యాంక్ బండ్‌ను మరింత సురక్షితంగా, శుభ్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రహరీ ఏర్పాటుచేశామని గురువారం ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొంతకాలంగా ట్యాంక్ బండ్ పరిసరాల్లో భద్రతా లోపాలపై ఆందోళనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో కమిటీలు స్వయంగా చొరవ చూపి ప్రహరీ నిర్మాణాన్ని చేపట్టాయి. ఇది సందర్శకులకు భద్రత కల్పించడమే కాక, పరిసరాల పరిశుభ్రత మెరుగుపడేందుకు కూడా తోడ్పడుతుందని తెలిపారు. కమిటీ సభ్యులు నిర్మాణ పనులను దగ్గరుండి పర్యవేక్షించారని, నాణ్యత విషయంలో రాజీపడలేదని స్థానికులు పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.

## మెనూ ప్రకారం భోజనం అందించాలి

ప్రజాపక్షం / మందమర్రి : సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో ఉంటూ చదువుతున్న విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం తప్పనిసరిగా అందించాలని సాంఘిక సంక్షేమ శాఖ ఎస్‌సి ఇడి చాతరాజుల దుర్గాప్రసాద్ సూచించారు. గురువారం మందమర్రి పట్టణంలో పర్యటించిన ఆయన పాత బస్టాండ్ వద్ద ఉన్న సాంఘిక సంక్షేమ బాలికల కళాశాల వసతి గృహం, భాగ్యనగర్ కాలనీలోని బాలుర కళాశాల వసతి గృహం, శ్రీపతి నగర్‌లోని బాలుర పాఠశాల వసతి గృహాన్ని సందర్శించి, విద్యార్థుల హాజరు రికార్డులను, భోజన సరఫరా వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత హాస్టల్ వార్డెన్లదే అని, వంటగదిని పరిశుభ్రంగా ఉంచి, హాస్టల్ పరిసరాలను శుభ్రంగా నిర్వహించాలని, విద్యార్థులకు ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రతిరోజూ విద్యార్థులతో మమేకమై, వారి బాగోగులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. ఈ తనిఖీ సందర్భంగా ఎఎస్‌డబ్ల రవీందర్, వార్డెన్లు తిరుమల, కిషోర్, శ్రీనివాస్ ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

ప్రజాపక్షం /పెంచికల్ పేట్ : మండలంలోని గుంట్లపేట్ గ్రామానికి చెందిన జాలరి వృత్తికి చెందిన గిరుగుల గంగయ్య బుధవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎంఎల్‌సి దండే విఠల్ ఆదేశాలతో, పోతపల్లి మాజీ సర్పంచ్ దాసరి చంద్రమౌళి మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, అంత్యక్రియల కోసం రూ.5 వేల నగదు సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఎల్‌సి దండే విఠల్ ఎల్లప్పుడూ ప్రజలతోపాటే ఉంటారు. మృతుడి కుటుంబానికి అన్ని వేళలా అండగా నిలవాలని మేము కృషి చేస్తాం" అని తెలిపారు. ఆయన వెంట గ్రామస్తులు గిరుగుల కొండయ్య, శిదం చీకటి, గిరుగుల మల్లేష్, బోయిరే వాగయ్య, సదాశివ్, శ్రీనివాస్, రాయమల్లు తదితరులు ఉన్నారు.

## ఆర్ఎల్‌సి శ్రీధర్‌ను తప్పించాలి

ప్రజాపక్షం / జైనూర్ : ఆసిఫాబాద్ మైనారిటీ గురుకులానికి ఇటీవల ఆఎల్‌సిగా నియమితులైన శ్రీధర్‌ను వెంటనే జిల్లా నుంచి తొలగించాలని మైనారిటీ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రేకు, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నదీమ్ అహ్మద్‌కు వేర్వేరు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్ఎల్‌సిగా గతంలో ఆసిఫాబాద్ జిల్లాలో పనిచేసిన శ్రీధర్ అనేక అక్రమాలకు పాల్పడ్డారన్న ఆరోపణలు ఉన్నాయని, అటువంటి వ్యక్తిని మళ్లీ అదే జిల్లాకు నియమించడం సరికాదని, ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసే విధంగా ఉన్న ఈ నియామకంపై ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని తక్షణమే ఆయనను ఈ జిల్లాలోని బాధ్యతల నుంచి తప్పించాలని కోరారు. షన్‌రైస్ ఫౌండేషన్ స్థాపకుడు షేక్ జమీల్, మండలమాజీ కోఆప్షన్ సభ్యుడు ఫిరోజ్ ఖాన్ ఉన్నారు.

## జెడ్‌పిటిసి, ఎంపిటిసి ఎన్నికలే లక్ష్యం

ప్రజాపక్షం / మందమర్రి : మంచిర్యాల జిల్లాలో జరగనున్న జడ్‌పిటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బహుజన్ సమాజ్ పార్టీ ముందుకు సాగుతుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ స్పష్టం చేశారు. గురువారం మందమర్రి పట్టణ అధ్యక్షుడు గాజుల శంకర్ ఆధ్వర్యంలో జరిగిన ఒక కార్యక్రమంలో పలువురు యువకులు బిఎస్‌పిలో చేరారు. ఈ సందర్భంగా ముల్కల్ల రాజేంద్రప్రసాద్, షేక్ రహీం బాబా, ఎస్‌కె. వాజిద్, షేక్ సర్వే ఆలంలకు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న జడ్‌పిటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా బిఎస్‌పి అభ్యర్థులు బరిలోకి దిగుతారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పార్టీ శ్రేణులను ఇప్పటికే ఎన్నికలకు సన్నద్ధం చేశామని, జడ్‌పి చైర్‌పర్సన్ ఎన్నికల్లో బహుజన్ సమాజ్ పార్టీ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన అన్నారు.

# కార్మికులను ప్రభుత్వోద్యోగులుగా గుర్తించాలి



ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ : మున్సిపాలిటీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వం దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ డిమాండ్ చేశారు. జులై 9న జరగనున్న దేశవ్యాప్త సమ్మె నేపథ్యంలో, ఆసిఫాబాద్ మున్సిపాలిటీ కమిషనర్ గజానంద్‌కు గురువారం సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ కార్మికులకు ప్రతినెల వేతనాలు చెల్లించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, జిఒ నంబర్ 60 ప్రకారం వెంటనే వేతనాలు చెల్లించాలని, మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులకు పర్మినెంట్ చేసే లోపు కనీసం రూ.26 వేలు చెల్లించాలి. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి. రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల్లో మూడు నుంచి ఐదు నెలల వేతనాలు బకాయిలుగా ఉన్నాయి, వాటిని వెంటనే చెల్లించాలని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరించకుండా చూడాలని, ఆ సంస్థల్లో ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు విధానాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు ఆత్మకూరి చిరంజీవి తదితరులు ఉన్నారు.

ఫోటో రైటప్ 03 ఎంసిఐ 15 ఎ : ఫర్నిచర్ జప్తు చేస్తున్న దృశ్యం

## అటవీ కార్యాలయాల ఫర్నీచర్ జప్తు



ప్రజాపక్షం / జన్నారం : కోర్టు ఆదేశాలను అమలు చేయనందుకు జన్నారంలోని ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ కార్యాలయం, దండేపల్లి మండలం తాళ్లపేట లోని స్పెషల్ రిజర్వ్ ఆఫీసర్ కార్యాలయాల ఫర్నీచర్‌ను, ఇతర సామగ్రిని కోర్టు సిబ్బంది గురువారం జప్తు చేశారు. అటవీ శాఖలో గతంలో పని చేసిన రాజన్నను విధుల నుంచి తొలగించడంతో, ఆయనకు 15.89 లక్షల నష్టపరిహారం చెల్లించాలని కోర్టు ఆదేశించింది. అయితే, ఈ ఆదేశాలను అటవీ అధికారులు అమలు చేయడంలో విఫలం కావడంతో, కోర్టు అధికారులు ఈ చర్యకు పూనుకున్నారు. ఈ జప్తు ప్రక్రియ గురువారం పూర్తయ్యింది.

# సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి



ప్రజాపక్షం / ఆసిఫాబాద్ : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని బిజెపి సీనియర్ నాయకుడు, వన్ నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కన్వీనర్ అరిగెల నాగేశ్వరావు కోరారు. గురువారం హైదరాబాదులో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని మర్యాదపూర్వకంగా కలిసిన ఆయన, శాలువ కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసిఫాబాద్ మండలంలో నిర్మాణ దశలో ఉన్న వంతెనలను పూర్తి చేయాలని, వట్టివాగు ప్రాజెక్ట్ కాలువల మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని, కొమురం భీం ప్రాజెక్ట్ పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి రైతులకు సాగు నీరు అందేలా చూడాలని, జిల్లాలో అమల్లో ఉన్న 49 జీవోను రద్దు చేయాలని తెలిపారు. ఈ సమస్యలన్నింటిని మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు స్పందించిన మంత్రి వివేక్ వెంకటస్వామి త్వరలోనే జిల్లాకు వచ్చి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు చెప్పారు.

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిని సన్మానించిన అరిగెల నాగేశ్వరావు

తెలంగాణ భాజపా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన రామచందర్ రావును గురువారం హైదరాబాదులో ఆయన నివాసంలో బిజెపి సీనియర్ నాయకుడు అరిగెల నాగేశ్వరావు శాలువ కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలోనే ఆసిఫాబాద్ జిల్లాలో పర్యటించి పార్టీ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పని చేయాలని, ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించాను అని తెలిపారు.

## సింగరేణిలో మారుపేర్ల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాపక్షం / శ్రీరాంపూర్ : సింగరేణి సంస్థ అభివృద్ధిలో నిరంతరం పాలుపంచుకుంటూ, మెడికల్ అన్‌ఫిట్ అయిన తర్వాత మారుపేర్ల సమస్యలను ఎదుర్కొంటున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని బాధితులు దబ్బేటి అంజయ్య, జి. రాజయ్య యాజమాన్యాన్ని కోరారు. గురువారం నస్పూర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాధితుడు దబ్బేటి అంజయ్య మాట్లాడుతూ 2021లో తాను అన్‌ఫిట్ అయ్యాను అని, మా అల్లుడికి ఉద్యోగం వస్తుందని ఆశించానని, కానీ మారుపేరు సమస్య కారణంగా విజిలెన్స్ అధికారులు ఉద్యోగాన్ని నిలిపివేశారని వాపోయారు. తమ సమస్య మాదిరిగానే సింగరేణి వ్యాప్తంగా అనేకమంది ఉద్యోగులు మారుపేర్లు, పేర్లలో అక్షర దోషాల వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దీనివల్ల ఉద్యోగాలు రాకపోవడం, బెనిఫిట్స్ నిలిచిపోవడంతో ఆర్థికంగా, మానసికంగా ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత ఉన్నతాధికారులు, అలాగే కార్మికుల పక్షాన నిలబడే యూనియన్లు ఈ సమస్యలపై స్పందించి, మారుపేర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మోత్కూరి రవికుమార్, సందీప్ కూడా పాల్గొన్నారు.

## శాఖాంబరధారిణిగా వారాహి మాత దర్శనం



**ప్రజాపక్షం / మందమర్రి :** మందమర్రిలోని శ్రీ హరిహర దేవస్థానం పక్కన గల సిఐఎస్‌ఎఫ్ బ్యారక్‌లో కొలువైన అమ్మవారి దేవాలయంలో వారాహి మాత నవరాత్రులు ఘనంగా జరుగుతున్నాయి. నవరాత్రులలో ఎనిమిదవ రోజైన నేడు, వారాహి మాత శాకంబరధారిణి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా వారాహి మాత నవరాత్రులను నిర్వహిస్తున్న నాగమణి, హేమలత, స్వరూప, లలిత, అన్నపూర్ణ, గీత మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా ఈ ఆలయంలో అమ్మవారు కొలువై ఉన్నారని, భక్తుల కోరికలు తీర్చే ఇలవేల్పుగా అమ్మవారు పూజలందుకుంటున్నారని కీర్తించారు. శుక్రవారం నవరాత్రుల ముగింపు రోజున వారాహి మాత హోమము, తీర్థ ప్రసాద వితరణ ఉంటాయని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని వారు కోరారు.

## బ్యాగుల పంపిణీ



**ప్రజాపక్షం / రామకృష్ణాపూర్ :** రామకృష్ణాపూర్‌లోని ఠాగూర్ స్టేడియం వద్ద ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో యువత జనం కోసం స్వచ్ఛంద సంస్థ దాతల సహకారంతో 40 మంది విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేశారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు పాఠశాలకు సంబంధించిన సమస్యలను కమిషనర్ రాజు దృష్టికి తీసుకువచ్చారు. సమస్యల పరిష్కారం కోసం పాఠశాల చుట్టూ కంచె, గేట్ ఏర్పాటు చేస్తామని కమిషనర్ హామీ ఇచ్చారు. యువత జనం కోసం స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేష్ మాట్లాడుతూ సంస్థకు సహాయం చేస్తున్న దాతలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ సభ్యులు గణేష్, తిరుపతి, కరుణాకర్, మెప్మా కోఆర్డినేటర్ శ్రీధర్, పేరెంట్స్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పెన్నులు, బ్యాగుల పంపిణీ

**ప్రజాపక్షం /మందమర్రి :** మండలంలోని అందుగులపేట ప్రాథమిక ఉన్నత పాఠశాలలో బిజెపి రాష్ట్ర యువ నాయకులు రవి సాగర్ ఆధ్వర్యంలో, జిల్లా అధ్యక్షులు నంగునూరు వెంకటేష్ విద్యార్థులకు పెన్నులు, బ్యాగులు, నోట్‌బుక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే కాకుండా, విద్యార్థులకు అన్ని మౌలిక వసతులతో పాటు నాణ్యమైన విద్యను అందించడానికి భారతీయ జనతా పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. దీనిలో భాగంగానే బిజెపి నాయకులు రవి సాగర్, రాములు పాఠశాలలోని విద్యార్థులకు అవసరమైన బ్యాగులు, పెన్నులు, నోటుబుక్కులు పంపిణీ చేస్తున్నారని పేర్కొన్నారు. సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర నాయకులు అందుగుల శ్రీనివాస్, మండల అధ్యక్షుడు జనార్ధన్, ఇన్‌చార్జి సంజీవరావు, పట్టణ అధ్యక్షుడు నరేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులున్నారు.

# అసత్య ఆరోపణలు మానుకోవాలి.. బహిరంగ చర్చకు రావాలి

### సింగల్ విండో డైరెక్టర్ ధర్ని మధుకర్




**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :** అసత్య ఆరోపణలు మానుకోవాలని, తగిన ఆధారాలు ఉంటే బహిరంగ చర్చకు సిద్ధం కావాలని సింగల్ విండో డైరెక్టర్, 21వ వార్డు ఇంచార్జ్ ధర్ని మధుకర్ మాజీ ఎంపిపి బేర సత్యనారాయణకు సవాల్ విసిరారు. గురువారం నస్పూర్‌లోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 2వ తేదీన స్థానిక ప్రెస్ క్లబ్‌లో బేర సత్యనారాయణ చేసిన అసత్యపు ఆరోపణలను తాను పూర్తిగా ఖండిస్తున్నట్లు ధర్ని మధుకర్ తెలిపారు. నిరాధారమైన వ్యాఖ్యలు మంచివి కావని హితవు పలికారు. తాను ఎవరి భూములను అక్రమంగా తీసుకోలేదని, ఒకవేళ ఆక్రమణకు పాల్పడినట్లు ఆధారాలతో నిరూపిస్తే, దైవసాక్షిగా ఆ భూములను ఈ ప్రాంత ప్రజలకు బేషరతుగా పంచుతానని పత్రికా ముఖంగా తెలియజేశారు. తగిన ఆధారాలతో శనివారం సర్వేనెంబర్ 8లోని రైస్ మిల్లు వద్దకు వస్తే తాను అన్న మాటలకు కట్టుబడి ఉంటానని, బేర సత్యనారాయణ తన పబ్బం గడుపుకోవడానికి, రాజకీయ లబ్ధి కోసం అనేక పార్టీలు మారారని విమర్శించారు. తనను గెలిపించి రాజకీయంగా పదవులు కట్టబెట్టిన 21వ వార్డు ప్రాంత ప్రజలకు ఏ విధంగానూ సహాయం చేయలేదని, ఎంపిపి స్థానంలో ఉండి రొడ్డ రాజేశం, గాజుల విజయలక్ష్మి, తిప్పని పద్మ, పోతురాజుల రమేష్ వంటి పేద ప్రజలకు సంబంధించిన భూములను అక్రమంగా లాక్కొని వారిని అనేక రకాలుగా ఇబ్బంది పెట్టిన విషయాన్ని మర్చిపోయావా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పొన్నారంలో ఇంటింటికీ ఆరు మొక్కల పంపిణీ



**ప్రజాపక్షం / మందమర్రి :** పెరుగుతున్న వాతావరణ కాలుష్యాన్ని నివారించే లక్ష్యంతో ప్రతి ఇంట్లో చెట్లు పెంచాలని, దీనిలో భాగంగానే ఇంటింటికి ఆరు మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు మండల ఎంపిడిఓ రాజేశ్వర్ తెలిపారు. గురువారం పొన్నారం గ్రామపంచాయతీ పరిధిలో మొక్కల పంపిణీ కార్యక్రమంలో ఎంపిడిఓ రాజేశ్వర్‌తో పాటు పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ సునీత, హౌసింగ్ ఎఇటిఎ. రాజమల్లు, జ్యోత్స్న, పంచాయతీ కార్యదర్శి హరీష్, కాంగ్రెస్ నాయకులు సంతోష్ కుమార్, బేర సమ్మయ్య, గ్రామస్తులు, మహిళలు బొజ్జ రాజమణి, సంధ్య, ముప్పిడి అంజయ్యలతో పాటు ఫీల్డ్ అసిస్టెంట్ జిల్లా గౌరవ అధ్యక్షుడు ఈద లింగయ్య పాల్గొన్నారు.

## కార్మిక క్షేత్రాల్లో కోతుల బెడద..



**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :** శ్రీరాంపూర్, నస్పూర్ ప్రాంతాలలోని కార్మిక క్షేత్రాలలో ప్రజలు కోతుల బెడదతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇళ్లలోకి చొరబడి తినుబండారాలను ఎత్తుకెళ్లడంతో పాటు, ఇంట్లో ఉన్నవారిపై దాడికి పాల్పడుతున్నాయి. రహదారి వెంబడి నడిచే వారిపై, ఉదయం వేళ పాఠశాలకు వెళ్లే పిల్లలను సైతం భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఈ వానరాల దాడికి తట్టుకోలేక వృద్ధులు, పిల్లలు, సాధారణ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కార్మిక క్షేత్రాలలో సమస్య తీవ్రతను దృష్టిలో ఉంచుకొని, సంబంధిత అధికారులు స్పందించి వానరాలను సురక్షితంగా జనజీవనానికి దూరంగా వదిలిపెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా ప్రపంచ మెకానిక్ దినోత్సవం





**ప్రజాపక్షం / జన్నారం :** జన్నారం పట్టణంలో గురువారం ప్రపంచ మెకానిక్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మెకానిక్‌లు మాట్లాడుతూ జూలై 3వ తేదీన తమకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు ఉండడం ఎంతో సంతోషకరంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మెకానిక్ టూవీలర్ యూనియన్ గౌరవ అధ్యక్షులు మార్కండేయ, ప్రధాన కార్యదర్శి రహీం, ప్రచార కార్యదర్శి ఇమ్రాన్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముజఫర్ అలీ ఖాన్, బీసీ సంఘం అధ్యక్షులు కోడూరు చంద్రయ్య, కడార్ల నరసయ్య, రాము, బి. నరేష్, తదితరులు పాల్గొన్నారు.

**మందమర్రి :** మధ్యతరగతి జీవనానికి ద్విచక్ర వాహనం ఒక ముఖ్యమైన సాధనంగా మారిందని, అటువంటి వాహనాల నిర్వహణలో మెకానిక్‌ల కృషి ప్రశంసనీయమని మెకానిక్ యూనియన్ సభ్యులు అన్నారు. ప్రపంచవ్యాప్తంగా జూలై 3వ తేదీని ద్విచక్ర వాహన మెకానిక్ దినోత్సవంగా జరుపుకుంటున్న సందర్భంగా గురువారం మందమర్రి పాత బస్టాండ్ ప్రాంతంలో మెకానిక్ యూనియన్ సభ్యులు జెండా ఎగురవేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన మెకానిక్ యూనియన్ అధ్యక్షుడు చిరుత మల్లేష్ పటేల్ జెండా ఆవిష్కరణ చేసి మాట్లాడారు. నేటి రోజుల్లో ద్విచక్ర వాహనాలు లేని ఇల్లు లేదని, అవి లేకుండా మనుగడ సాగించడం కష్టమని అన్నారు. ఈ వాహనాలకు సాంకేతిక పరికరాలను సరిచేయడంలో, నిర్వహించడంలోనైపుణ్యంకలిగిన మెకానిక్‌ల కృషిని, ప్రాముఖ్యతను గుర్తించాలని, ప్రత్యేకించి ప్రపంచ మెకానిక్ డే జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. బైక్ మెకానిక్‌లుఉపాధ్యక్షుడుఎర్రోజు బ్రహ్మం, ప్రధాన కార్యదర్శి ముత్యంపల్లి భాస్కర్, మర్రి రాము, మెరుగు కిషన్, కస్తూరి సత్యం,కుమార్,ఓ.శ్రీనివాస్,తుమ్మల శ్రీనివాస్, సురేష్,మున్నా,ఓదెలు,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీ విత్తనాలు సద్వినియోగం



**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్ :** ప్రభుత్వం సబ్సీడీలో అందిస్తున్న విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి రామకృష్ణ అన్నారు. గురువారం కాగజ్‌నగర్ మండలంలోని చారిగాం గ్రామంలో జాతీయ ఆహార భద్రత పథకం (ఎన్‌ఎఫ్‌ఎస్‌ఎం) ద్వారా రైతులకు కంది, జొన్న విత్తనాలు ఉచితంగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎఒ రామకృష్ణ మాట్లాడుతూ సబ్సీడిపై విత్తనాలు తీసుకున్న రైతులు వాటిని సరిగా నిల్వ చేయడం, సరైన సమయంలో వాటడం ద్వారా అధిక దిగుబడి సాధించి అధిక ఆదాయాన్ని పెంచుకోవచ్చని తెలిపారు. సబ్సీడి విత్తనాలు కావల్సిన రైతులు పట్టాపాస్ పుస్తకం, ఆధార్ కార్డు తీసుకు రావాలని సూచించారు. అనంతరం రైతులకు పలు సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎఇఒ శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ షాప్ తనిఖీ




**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్ :** కాగజ్‌నగర్ మండలంలోని ఫర్టిలైజర్ షాప్‌ను గురువారం ఎఇఒ సృజన తనిఖీ చేశారు. షాపులోని స్టాక్‌ను పరిశీలించి దుకాణంలో ఉన్న ఎరువులు, విత్తనాల నిల్వలను తనిఖీ చేశారు. లైసెన్స్, ధరల పట్టిక, స్టాక్ రిజిస్టర్‌లను పరిశీలించి నాణ్యతను పరిక్షించారు. రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు అందించాలని సూచించారు. రైతులకు విత్తనాలు లేదా ఎరువులు కొనుగోలు చేయకుండా జాగ్రత్త పడాలని, ఏమైనా అనుమానాలుంటే అధికారులకు తెలియజేయాలని సూచించారు.

## ఓపెన్ డిగ్రీలో ప్రవేశాలకు దరఖాస్తు

**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్ :** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటి 2025 26 విద్యా సంవత్సరానికి గాను అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకునేందుకు యూనివర్సిటి నోటిఫికేషన్ జారీ చేసినట్లు కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కె. శ్రీదేవి, కో ఆర్డినేటర్ తూడూరు దత్తాత్రేయ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇంటర్మీడియెట్ పాస్ అయిన లేదా తత్సమాన అర్హత కలిగిన అభ్యర్థులు ఓపెన్ డిగ్రీ బిఎ, బి.కాం, బి.ఎస్‌సిలో ఆన్‌లైన్‌లో ప్రవేశాలు ఆన్‌లైన్ ద్వారా పొందాలన్నారు. ప్రవేశాలు పొందేందుకు ఆగస్టు 13 చివరి తేది అని తెలిపారు. యూనివర్సిటి వెబ్ సైట్‌లో వివరాలు నమోదు చేసుకుని రెండు సెట్‌ల జిరాక్స్ కాపీలు కళాశాలలో ఇవ్వాలని తెలిపారు. డిగ్రీలో మధ్యలో ఆపివేసిన వారు యూనివర్సిటి పర్మిషన్‌తో అడ్మిషన్ కంటిన్యూ చేస్తున్న 2,3 సంవత్సరం (2016 సంవత్సరం నుండి) సెమిస్టర్ విద్యార్థులు, ప్రస్తుతం డిగ్రీ విద్య అభ్యసిస్తున్న 2021 22 నుంచి 2024 25 సంవత్సరం విద్యార్థులకు తమ ట్యూషన్ ఫీజును ఆన్‌లైన్ ద్వారా ఆగస్టు 13వ తేదీలోగా చెల్లించాలని ఇతర వివరాలకు 9160144943, 949414314 లేదా 9866398678ను సంప్రదించాలని సూచించారు.

## నూతన ఎస్ఐకు ఘన సన్మానం

ప్రజాపక్షం/తానూర్ : మండల కేంద్ర పోలీస్ స్టేషన్లో గురువారం నూతనంగా పదవి బాధ్యతలను చేపట్టిన ఎస్ఐ షైక్ జుబేర్,ను ఝరి(బి) మాజీ సర్పంచ్ బాబన్న గైక్వాడ్ లాలు,సాయినాథ్,మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎస్ఐ జుబేర్,మాట్లాడుతూ..శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతిఒక్కరూసహకారించాలని తెలిపారు.

## మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన

ప్రజాపక్షం/ముధోల్ : మండల కేంద్రమైన ముధోల్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు గురువారం స్థానిక ఎస్సై బిట్ల పెర్సిస్ మత్తు పదార్థాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించడంతో జీవితం నాశనం అయిపోతుందని వాటి బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని వెల్లడించారు.విద్యార్థులు చదువుపై దృష్టి సారించి ఉన్నతమైన స్థానాలను అధిరోహించి తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ప్రతిష్టను పెంచాలన్నారు.చదివే ఉన్నతమైన జీవితానికి మార్గమని తెలిపారు.మత్తు పదార్థాల అవగాహన కార్యక్రమంలో భాగంలో విద్యార్థులకు వ్యాసరచన,చిత్రలేఖన పోటీలు నిర్వహించి వాటిలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేయడం జరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది,పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బంగారు గొలుసు దొంగ అరెస్ట్

ప్రజాపక్షం/కుంటాల:కుంటాల మండలంలోని కల్లూర్ జాతీయ రహదారిపై గత నెల 30న మహిళ మె డలోంచి గొలుసు దొంగ తనాని ప్రయత్నించిన దొంగ ఎట్టకేలకు పోలీసులకు చిక్కాడు.వివరాలను గురువారం ఎస్ఐ అశోక్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు.నిజామాబాద్ జిల్లాలోని పోచంపాడ్ కి చెందిన యువరాజ్ స్థానికంగా ఓ హోటల్ ల్లో పని చేస్తున్నాడు.ముధోల్ మండలం బోరిగాం కు చెందిన నాగ పొల్ల లక్ష్మీ భర్త తో కలిసి కుంటాల మండలంలోని అంధకుర్ కు బంధువుల ఇంటికి వస్తుంది.బైక్ పై వస్తున్న దంపతులను గమనించిన యువరాజ్ మోటార్ సైకిల్ పై వచ్చి బంగారు గొలుసు లాగే ప్రయత్నం చేశాడు. దంపతులు ఎదురు తిరగడం తో దుండగుడు పారిపోయాడు.నిందితుడిని గమనించిన స్థానికులు బైక్ ను వెంబడించారు.బైక్ నెంబర్ ను పోలీసులకు సమాచారం ఇచ్చారు.గత నాలుగు రోజుల నుండి పరారీలో ఉన్న దొంగ ను బైక్ నెంబర్ ఆధారంగాపోలీసులు పట్టుకుని విచారించారు. కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించినట్లు ఎస్ఐ అశోక్ తెలిపారు.

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి : బాలశక్తి కార్యక్రమం కింద గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ గోపాల్ ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన నిర్వహించారు. ఎల్డిఎం మాట్లాడుతూ,విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే ఆర్థిక వ్యవస్థపై అవగాహన పెంచుకోవాలని సూచించారు.బ్యాంకింగ్ వ్యవస్థ,సైబర్ నేరాల పట్ల జాగ్రత్తలు,పొదుపు అలవాట్లు వంటి అంశాలు ఆర్థిక అక్షరాస్యతలో భాగమని వివరించారు.

# ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొండదాం.. జన్నారంలో ర్యాలీ



ప్రజాపక్షం / జన్నారం : అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగుల నిషేధ దినోత్సవం సందర్భంగా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని పిలుపునిస్తూ రాఘవేంద్ర లిటిల్ హన్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. గురువారం జన్నారం మండల కేంద్రంలో రాఘవేంద్ర లిటిల్ హన్స్ పాఠశాల నుండి ధర్మారం చౌరస్తా మీదుగా బస్టాండ్ వరకు ర్యాలీగా వెళ్లి, రోడ్డు పక్కన ఉన్న దుకాణదారులకు ప్లాస్టిక్ నిషేధం గురించి వివరించారు. పాఠశాలలో ప్లాస్టిక్ నిషేధంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న జన్నారం మాజీ జెడ్పిటిసి, రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ ఎర్ర చంద్రశేఖర్ మాట్లాడుతూ, తన చిన్నతనంలో మోదుగు ఆకులలో భోజనం చేసేవారని, అప్పుడు మంచి ఆరోగ్యంగా ఉండేవారమని గుర్తు చేసుకున్నారు. ప్లాస్టిక్ వస్తువుల వినియోగం పెరగడంతో రోగనిరోధక శక్తి తగ్గుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. దశలవారీగా ప్లాస్టిక్ను దూరం చేసుకోవాలని, అందరూ మందం కలిగిన కాగితాలతో, తాడుతో తయారైన జూట్ బ్యాగులను వినియోగించాలని సూచించారు. రాఘవేంద్ర విద్యాసంస్థల కరస్పాండెంట్ ఎర్ర సంపత్, ప్రిన్సిపల్ శ్రీనివాస్, డీన్ హేమలత షిండే, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రమక్రమంగా పెరుగుతున్న నిజాంసాగర్ ప్రాజెక్టులో నీరు



ప్రజాపక్షం/నిజాంసాగర్: ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వరప్రదాయిని అయినటువంటి నిజాంసాగర్ ప్రాజెక్టును ఇరిగేషన్ ఎస్ఈ శ్రీనివాస్ బుధవారం సాయంత్రం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ప్రాజెక్టు అధికారులు సిబ్బందితో మాట్లాడి పలు సలహాలు, సూచనలు చేశారు. ప్రస్తుతం వర్షాకాలం అయినందునా ప్రాజెక్టు నీటిమట్టం క్రమ క్రమంగా పెరుగుతుందని, నీటి ప్రవాహం పెరిగితే నీటిని వదిలేందుకు గాను ప్రాజెక్టు వరద గేట్లను సిద్ధం చేసుకోవాలన్నారు. ఏవైనా మరమ్మతులు ఉంటే తక్షణం చేపట్టుకోవాలన్నారు. ఆయన వెంట ప్రాజెక్టు ఎస్ఈ రాజశేఖర్, ఈఈ సోలోమాన్, ఏఈలు శివ, సాకేత్, అక్షయ్, సిబ్బంది ఉన్నారు.

## కడ్తాల్లో హైమద్ పాషా మృతి

ప్రజాపక్షం/సోన్ : మండలంలోని కడ్తాల్ గ్రామంలో విషాదం చోటు చేసుకుంది.గ్రామానికి చెందిన హైమద్ పాషా(చోటు) ఇటీవల అనారోగ్యంతో కన్నుమూశారు.ఈ విషయం తెలుసుకున్న నిర్మల్ ఉమ్మడి మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు వి.సత్యనారాయణ గౌడ్ హైమద్ పాషా సోదరుడు,విశ్రాంత ఆర్టీసీ కంట్రోలర్ మహమ్మద్ మౌలానా కుటుంబాన్ని పరామర్శించారు.మృతుడి నివాసానికి చేరుకున్న సత్యనారాయణ గౌడ్,మహమ్మద్ మౌలానాను ఓదార్చి,హైమద్ పాషా మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ పరామర్శ కార్యక్రమంలో అయన వెంట పిఎసిఎస్ వైస్ చైర్మన్ బర్మ దాసు,బిజెపి నాయకులు మేకల అశోక్,కే.లక్ష్మారెడ్డి,ఎం.శంకరన్న,మాజీ ఉపసర్పంచ్ భీమేష్,రమణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్కు దీటుగా ‘పీచర’ పాఠశాల

ప్రజాపక్షం/లక్ష్మ ణచందా : ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల కృషితో బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇంటంటా తిరడం వల్ల గతం కంటే ఈ సంవత్సరం 20 మంది పిల్లలు అధికంగా పాఠశాల చేరారని తెలియజేశారు.పాఠశాలలో ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్ ప్రోగ్రాం డిజిటల్ తరగతులు నిర్వహించడం అభినందనీయం ఒకటవ తరగతిని పరిశీలించిన డీఈఓ ఆటపాటలతో బోధించిన విషయాన్ని చూసి బోధిస్తున్న ఉపాధ్యాయురాలిని అభినందించారు.పాఠం చెబుతున్న తరగతిలో కూర్చొని పాఠం విన్న డీఈవో సంతృప్తిని వ్యక్తం చేశారు.కష్టపడి పని చేస్తే జిల్లాలోనే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని ఉపాధ్యాయులను ఉద్దేశించి అన్నారు...ఈ పాఠశాల ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా నిర్వహిస్తున్నందుకు పాఠశాల ఉపాధ్యాయులందరినీ అభినందించారు.జిల్లా కొఆర్డినేటర్ లింబాద్రి మండల విద్యాధికారి అశోక్ వర్మ,జెడ్పిహెచ్ఎస్ లక్ష్మ ణ్ చాందా కాంప్లెక్స్ ప్రాథమిక పాఠశాల పీచర ప్రధానోపాధ్యాయులు దాసరి శంకర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వరంగ పరిశ్రమలను రక్షించుకుందాం..



ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ : జులై 9న జరిగే దేశవ్యాప్త సర్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా,(టి.యు.సి.ఐ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే.రాజన్న కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.గురువారం రోజున జిల్లా కేంద్రంలో గల బీడీ ఫ్యాక్టరీలో సమ్మె నోటీస్ అందజేయడం అయినది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ పరిశ్రమలను పరిరక్షించాలని,కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని,కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని,కనీస పెన్షన్ 9000 ఇవ్వాలని బీడీ పరిశ్రమపై విధించిన 28 శాతం జీఎస్టీని తగ్గించాలని,బీడీ పరిశ్రమలు నిర్వీర్యం చేసే కోట్పచట్టాన్ని రద్దు చేయాలని తదితర డిమాండ్ల సాధన కోసం జాతీయ కార్మిక సంఘాల తో పాటు,రాష్ట్ర కార్మిక సంఘాలు,వివిధ సంఘాలు ఫెడరేషన్లు జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయని,ఈ సమ్మెలో కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.కేంద్ర లో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి,కార్మికుల శ్రమను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి కంకణం కట్టుకున్నది అన్నారు.దానిలో భాగంగానే ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తుందని ముందు తరాల కార్మిక వర్గం పోరాడి రక్త తర్పణ చేసి హక్కులు,చట్టాలు సాధిస్తే,నేడు కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చి కార్మిక హక్కులను కాలరాయడానికి పూనుకున్నది అన్నారు. పి.కిషన్,పి.రాజేందర్,పోశెట్టి,లక్ష్మ ణ్,గంగామణి,లక్ష్మి ,విజయ,కమల,పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాల తనిఖీ

ప్రజాపక్షం/కుంటాల : ఎరువులు,పురుగు మందులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ కమల్ సింగ్ అన్నారు.గురువారం మండలకేంద్రంలో పలు ఫర్టిలైజర్స్ దుకాణాలను తనిఖీ చేశారు.ప్రైవేటు డీలర్లు యూరియా,డి.ఎ.పి కృత్రిమ కొరత సృష్టించినా,ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.దుకాణాల్లో స్టాక్ నిల్వ,రికార్డులను,లాట్ నంబర్ లేబుల్,ధరల పట్టిక ను పరిశీలించారు.ఎరువులకు సంబంధించిన పూర్తి వివరాలు బోర్డుపై ప్రదర్శించాలన్నారు.ఈ తనిఖీలో భాగంగా ఏవో విక్రం తదితరులు ఉన్నారు.

## నియామకంపై ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు



ప్రజాపక్షం/నిర్మల్టౌన్ : తెలంగాణ రాష్ట్ర కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ (టిటిసిడివిఎ) ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా కేంద్రంలోని దివ్య గార్డెన్లో గురువారం రోజు జరిగిన నిర్మల్ జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల్లో ప్రస్తుత అధ్యక్షుడు సాదం అరవింద్ మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నికై హ్యాట్రిక్ విజయాన్ని నమోదు చేశారు.ఈ ఎన్నికల ప్రక్రియను జిల్లా వ్యాప్తంగా ఉన్న కెమిస్ట్,డ్రగ్గిస్ట్ సభ్యులు పారదర్శకంగా నిర్వహించారు.ఈ ఎన్నికల్లో నేరెళ్ల ప్రమోద్ ప్రధాన కార్యదర్శిగా,బద్రి శ్రీనివాస్ కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి టిటిసిడివిఎ రాష్ట్ర నాయకులు,జిల్లాలోని సీనియర్ సభ్యులు అభినందనలు తెలిపారు.గత రెండు పర్యాయాలుగా సాదం అరవింద్ నేతృత్వంలో జిల్లా అసోసియేషన్ సభ్యుల సంక్షేమం,వారి సమస్యల పరిష్కారం ప్రశంసించారు.కొత్తగా ఎన్నికైన కార్యవర్గం జిల్లాలోని కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ల సమస్యలను పరిష్కరించడానికి,వారి వ్యాపార అభివృద్ధికి తోడ్పడటానికి కృషి చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.సాదం అరవింద్ మాట్లాడుతూ,తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలుపుతూ,సభ్యులందరి సహకారంతో జిల్లా అసోసియేషన్ను మరింత బలోపేతం చేస్తానని,వారి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని,వారి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## జూనియర్ కళాశాల పరిశీలన



ప్రజాపక్షం/లోకేశ్వరం : లోకేశ్వరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ను మాధ్యమిక అధికారి జాదవ్ పరశురాం పరిశీలించారు. మొదటగా అధ్యాపకులతో సమావేశం ఏర్పాటు చేసి అడ్మిషన్ల ప్రక్రియను గురించి ఆరా తీశారు.వీలైనంతవరకు పదవతరగతి పాసైన విద్యార్థులను కౌన్సిలింగ్ నిర్వహించి ప్రవేశ ప్రక్రియను వేగవంతం చేయాలని విద్యార్థులను పెంచాలని గత సంవత్సరం కంటే 30 శాతం ఎక్కువగా పెరిగేలా చూడాలని కష్టపడాలని కోరారు.అలాగే కళాశాలలో చేరిన విద్యార్థులు క్రమం తప్పకుండా హాజరు కావాలని అన్నారు.అలాగే విద్యార్థులతో మాట్లాడుతూ మంచి మార్కులతో ఉత్తీర్ణులై ఒక జీవిత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని కళాశాలకు,తల్లిదండ్రులకు పేరు తేవాలని పలు సూచనలు తెలియజేశారు. ప్రిన్సిపాల్ గౌతమ్ అధ్యాపకులు పాల్గొన్నారు.

# డ్రగ్ ఫ్రీ తెలంగాణపై అవగాహన ర్యాలీ

**ప్రజాపక్షం/భీమ్‌గల్:**విద్యార్థులు గంజాయి, మత్తుపదార్థాలు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని విద్యార్థి సేనా ఆధ్వర్యంలో గురువారం నాడు భీమ్‌గల్ మండల కేంద్రంలో కృషి పబ్లిక్ విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భఃగా విద్యార్థిసేనా జిల్లా సంయుక్త కార్యదర్శి వెంకటేష్ నాయక్ మాట్లాడుతు తెలంగాన రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రమంతటా వంద రోజుల కార్యక్రమాలలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.విద్యార్థులు మానసిక ఒత్తిడి గురికాకుండా క్రీడలకు ప్రాదాన్యత ఇవ్వాలన్నారు.డ్రగ్స్ నిర్మూలనకు పోలీసు, అబ్కారిశాఖా వారు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిసేనా నాయకులు ప్రణయ్, వికాస్, సిద్ధు, అజయ్ అంజి, అరవింద్ తదితరలు పాల్గోన్నారు.

# రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** పోలీస స్టేషన్ పరిధిలోని పలువురు రౌడీ షీటర్లకు ఎస్ఐ సందీప్ గురువారం కౌన్సిలింగ్ నిర్వహించారు.త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు రానున్న నేపథ్యంలో ఎలాంటి గోడవలు,అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలో భాగంగా వారికి కౌన్సిలింగ్ నిర్వహించినట్లు ఎస్ఐ తెలిపారు.

# అంబేద్కర్‌ను అవమానించిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/భీమ్‌గల్:** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ను అవమానించిన జిల్లా కేంద్రానికి చెందిన బండారి రఘురామ యాదవ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతు గురువారం నాడు స్థానిక పోలీస స్టేషన్‌లో అంబేద్కర్ యువజన సంఘం అధ్వర్యంలో ఎస్ఐ సందీప్‌కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భఃగా సంఘం సభ్యులు మాట్లాడుతు సిర్పూర్ కాగజ్‌నగర్‌కు చెందిన దళిత యువతిని రఘురామ్ 2021లో ప్రేమించి పెళ్ళి చేసుకోని మోసం చేశాడని అన్నారు.తనకు న్యాయం చేయాలని ఫోన్‌లో సంప్రదించగా కులం పేరుతో తిట్టడమే కాకుండా అంబేద్కర్‌ను అవమానించేలా వాఖ్యలు చేయడం పై మండిపడ్డారు.రఘురామ్‌పై అట్రాసిటి కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్‌ను కోరారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం సభ్యులు రవి,నవీన్,లింబాద్రి తదితరలు పాల్గోన్నారు.

# నేడు ఖర్గే సభను సక్సెస్ చేద్దాం...

**ప్రజాపక్షం/ఆర్మూర్ :** కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చీఫ్ గెస్ట్‌గా హైదరాబాద్ ఎల్‌బి స్టేడియంలో నేడు నిర్వహించనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని నియోజకవర్గ ఇన్‌చార్జి పొద్దుటూరు వినయ్ కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆర్మూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సురకంటి చిన్నారెడ్డి ఏఎంసి వైస్‌చైర్మన్ ఇస్సాపల్లి జీవన్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ హైదరాబాద్‌లో జరగనున్న ఖర్గే సభను విజయవంతం చేసేందుకు నియోజకవర్గం నుండి పెద్ద సంఖ్యలో జనాన్ని తరలిస్తున్నామని వారు తెలిపారు. ఒకరికి మరొకరు సమాచారం చేరవేసుకొని సమన్వయంతో సభకు విచ్చేసి విజయవంతం చేయాలని కార్యకర్తలకు నేతలకు విజ్ఞప్తి చేశారు. సమావేశం ద్వారా ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో నేరుగా కలిసి మాట్లాడే అవకాశం ఉన్న నేపథ్యంలో కాంగ్రెస్ నేతలు పెద్ద ఎత్తున తరలిరావాలని కాంగ్రెస్ నేతలకు పిలుపునిచ్చారు.

# కార్మికుల పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలి

**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని ఆయా గ్రామాలలో గ్రామ పంచాయతీ కార్మికులకు మూడు నెలలు పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని కోరుతూ గురువారం మోర్తాడ్ ఎంపీడీవో తిరుమలకు, వారి సమస్యలతో కూడిన విజ్ఞాపన పత్రాన్ని ఇచ్చారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే తీర్చాలని నిజామాబాద్ జిల్లా రూరల్ కామారెడ్డి జిల్లా సంయుక్త వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కిషన్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 2016సం వత్సరంలో సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీం కోర్టు తీర్పునిచ్చిందని, తెలంగాణ ప్రభుత్వం ఆ తీర్పును వెంటనే గ్రామ పంచాయతీ కార్మికులకు అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికులు చెత్తచెదారం మధ్య పని చేస్తూ తమ ఆరోగ్యాలను పణంగా పెట్టి పల్లెలను శుభ్రంగా ఉంచుతూ ప్రజల ఆరోగ్యాలను కాపాడుతుంటే వారికి నాలుగు నెలల నుంచి జీతాలు రాక అవస్థలు పడుతున్నారని మండిపడ్డారు. వారికి శ్రమకు తగ్గ ఫలితం ఇవ్వకుండా వారి శ్రమను కారు చౌకగా దోచుకుంటున్నారని విమర్శించారు. మున్సిపాలిటీల్లో, గ్రామ పంచాయతీలో పని చేసే కార్మికులు ఒకే పని చేస్తున్నప్పటికీ మున్సిపాలిటీలో జీవో నంబర్ 60 ప్రకారం 16,500చెల్లిస్తుంటే గ్రామ పంచాయతీ కార్మికులకు మాత్రం 9500మాత్రమే చెల్లిస్తున్నారన్నారు. దీనివల్ల కుటుంబ పోషణ భారమై కార్మికులు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారన్నారు. పదవీ విరమణ బెనిఫిట్ కింద 5లక్షల రూపాయాలు చెల్లించాలని, కార్మికులు మరణించినా, పదవీ విరమణ పొందిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని తదితర డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.సత్తమ్మ, కార్మిక సంఘం నాయకురాలు టియుసిఐ జిల్లా నాయకురాలు మండల నాయకులు దశరథ్, లక్ష్మణ్, మజీద్, నరసయ్య, నాగమణి, మత్తెక్క, రాజు, సువర్ణ, గజానంద్ తదితరులు పాల్గొన్నారు.

# టీచర్ల సర్దుబాటు



**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని వివిధ గ్రామాలలోని పాఠశాలలో టీచర్లను సర్దుబాటు చేసినట్లు మోర్తాడ్ ఎంఈఓ సమ్మిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం మోర్తాడ్ మండల విద్యా వనరుల కేంద్రంలో టీచర్ల సర్దుబాటు విషయంలో సమావేశం నిర్వహించడం జరిగిందని ఎంఈవో డి.సమ్మిరెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, జడ్పీహెచ్ఎస్ దొన్కల్ ప్రధానోపాధ్యాయులు కలిసి టీచర్ల సర్దుబాటు చేయడం జరిగిందన్నారు. ఎస్ ధర్మోరం నుంచి ఎంపీపీ ఎస్ రాంనగర్ దోన్‌పాల్ కు ఎల్ నిషిత ఎం పి పి ఎస్ తిమ్మాపూర్ నుంచి ఎంపీయుపిఎస్ మధు నగర్ తిమ్మాపూర్‌కు, అలాగే సిహెచ్ కిరణ్ కుమార్ ఎంపిపి ఎస్ దొనకల్ నుంచి ఎంపిపి ఎస్ శెట్టిపల్లి కు పి.జ్యోతి ఎంపీ యుపిఎస్ గాండ్లపేట్ నుంచి ఎంపిపి ఎస్ గర్ల్స్ మోర్తాడ్‌కు సర్దుబాటు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో మండల విద్యాధికారి డి.సమ్మిరెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు డికె జగదీశ్వర్, ఏ.ప్రభాకర్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఎం.ప్రవీణ్, ఏ.బాలరాజు, ఎం.రవీందర్, బి.రమేష్, మధుసూదన్ రావు, డి.ప్రశాంత్ పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి



**ప్రజాపక్షం/ఎడపల్లి:** కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జూలై 9న దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మికులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా రాష్ట్ర కమిటీ నాయకులు బి.మల్లేష్ పిలుపునిచ్చారు. గురువారం ఎడపల్లి మండలం జాన్కంపేట్ గ్రామంలో జూలై 9న జరగనున్న సార్వత్రిక సమ్మెకు సంబంధించిన గోడ పత్రాలను తెలంగాణ ప్రగతి శీల బీడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బి.మల్లేష్ మాట్లాడుతూ.. కార్మిక వ్యతిరేకమైన నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని, ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ కార్మికులకు ఇచ్చే పెన్షన్‌ను నెలకు రూ.9000కు పెంచాలని, వెయ్యి బీడీలకు రూ.500వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం బీడీలపైన విధిస్తున్న వస్తు, సేవల పన్నుని తగ్గించాలని, ఇపిఎఫ్ డబ్బుల నుంచి 20శాతం వాటాను షేర్ మార్కెట్లకు తరలించడాన్ని ఆపాలన్నారు. అర్హులైన కార్మికులందరికి జీవన భృతిని అందించాలనే కార్మికుల డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికులందరూ తమ హక్కుల సాధన కోసం జూలై 9న జరిగే ఈ సమ్మెలో అధిక సంఖ్యలో పాల్గొనాలని బి.మల్లేష్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఒడ్డెమ్మ, బుజ్జక్క, లక్ష్మి, ఎం.సావిత్రి, మణమ్మ, గంగామణి, సుజాత, గోదావరి, రాధా, సుశీల తదితరులు పాల్గొన్నారు.

# నవ్యభారతి గ్లోబల్ పాఠశాలలో విద్యార్థుల పార్లమెంటరీ ఎన్నికలు



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:** ఎన్నికలు విద్యార్థులలో ప్రజాస్వామ్య విలువలు, నాయకత్వ లక్షణాలు పెంపొందిస్తాయని చైర్మన్ కె. సంతోష్‌కుమార్, కరస్పాండెంట్ కె. శ్రీదేవిలు అన్నారు. గురువారం నగరంలోని నవ్యభారతి గ్లోబల్ పాఠశాలలో బుధవారం విద్యార్థుల పార్లమెంటరీ ఎలక్షన్స్ ఘనంగా ప్రజాస్వామ్య విలువలతో నిర్వహించబడ్డాయి. హెడ్‌బాయ్,హెడ్ గర్ల్, స్పోర్ట్స్ కెప్టెన్, ఎకో హెల్త్ కల్చరల్ పదవుల కోసం మొత్తం 14 మంది విద్యార్థులు పోటీలో పాల్గొన్నారు. తమ సామర్థ్యాన్ని, నాయకత్వ గుణాలను ప్రదర్శించేందుకు విద్యార్థులు ముందుకొచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ కె. సంతోష్‌కుమార్, కరస్పాండెంట్ శ్రీదేవిలు మాట్లాడుతూ ఈ రకమైన ఎన్నికలు విద్యార్థులలో ప్రజాస్వామ్య విలువలు, నాయకత్వ లక్షణాలు బాధ్యత గల పౌరునిగా ఎదగాలనే లక్ష్యాన్ని నూరిపోస్తాయన్నారు. విద్యార్థుల ఉత్సాహం చూస్తే భవిష్యత్తులో దేశానికి మంచి నాయకులు సిద్ధమవుతారనే నమ్మకం కలుగుతోందని తెలిపారు. ఎన్నికలు పూర్తి పారదర్శకంగా నిర్వహించబడ్డాయి. విద్యార్థులు తమ ఓటు హక్కును వినియోగించుకుంటూ మంచి భాగస్వామ్యాన్ని చూపించారు. త్వరలో ఫలితాలు ప్రకటించబడుతాయని తెలిపారు. అనంతరం తమ ఓటు హక్కులను వినియోగించుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఆంటోని, హెచ్ఆర్ లత, ఐటి వైస్‌ప్రిన్సిపాల్ సుధీర్, వైస్‌ప్రిన్సిపాల్ సరిత, ఎలక్షన్ కమీషనర్లుగా కె. జానకీ, ప్రతిమ, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉద్యమ కళాకారులకు న్యాయం జరిగేలా చూస్తాం



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:** తెలంగాణ ఉద్యమ కళాకారులకు న్యాయం జరిగేలా చూస్తామని జిల్లా అధ్యక్షులు చిట్టిబాబు, ప్రధాన కార్యదర్శి దేగావత్ గణేష్, ఉపాధ్యక్షులు కర్క రమేష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సుభాష్‌నగర్‌లోని ఆంజనేయులు స్టూడియోలో తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం జిల్లా కమిటీని గురువారం రాష్ట్ర చైర్మన్ అనువోజ్ వెంకటేష్, రాష్ట్ర అధ్యక్షులు దరువు అంజన్న, ప్రధాన కార్యదర్శి ప్రతాప్, జిల్లా ఇన్‌చార్జి కొండ్ర కుమార్ ఆదేశాల మేరకు జిల్లా కమిటీని ఏర్పాటు చేశామన్నారు. జిల్లా అధ్యక్షులుగా ఆండ్రాస్ చిట్టిబాబు, ప్రధాన కార్యదర్శిగా దేగావత్ గణేష్, కోశాధికారిగా మాడబోయి ఆంజనేయులు, ఉపాధ్యక్షులుగా కర్క రమేష్, మోర్తాడ్ రవి, ప్రచార కార్యదర్శిగా సబావత్ గోపాల్, సహాయ కార్యదర్శులుగా ఎర్రోళ్ల స్రవంతి, బ్యాగరి శ్రీధర్, సలహాదారులుగా పొగరి సంజీవ్, సభ్యులుగా అహ్మద్ సాగర్, మహేందర్, నవీన్, సంతోష్, సద్గురునాథ్, యోగేష్ జోషిలను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు చిట్టిబాబు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కష్టపడి పని చేసిన కళాకారుల ఉద్యోగ సాధన కోసం రాష్ట్ర కమిటీ ఇచ్చిన ఆదేశాల మేరకు ఎలాంటి కార్యక్రమాలు చేపట్టిన సిద్ధంగా ఉంటామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన కళాకారులకు ఉద్యోగాలు కల్పించాలని ఈ సందర్భంగా కోరారు.

# ఆలయ భూమిలో సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు పరిశీలన



**ప్రజాపక్షం/ఎడపల్లి:** ఎడపల్లి మండలం జాన్కంపేట్ గ్రామ శివారులోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానానికి చెందిన భూమిలో రెండు మెగావాట్ల సామార్థ్యం గల సోలార్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసేందుకు రెడ్కో, డిఆర్డిఏ అధికారులు, దేవాదాయశాఖ ఆలయ కార్యనిర్వహణాధికారి వేణు పరిశీలించారు. సుమారు రూ. 6కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న ఈ సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు మహిళా సంఘాల ద్వారా కేటాయించిన ఆలయ భూమిని అధికారులు సందర్శించారు. లక్ష్మీ నరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో జరిగిన ఈ పరిశీలనలో రెడ్కో సంస్థ అధికారులు, అదనపు డిఆర్డిఓడిఆర్డిఏ మధుసూదన్, డిప్యూటీ ప్రాజెక్ట్ మేనేజర్ మోహన్ పాల్గొన్నారు. లైన్ డిపార్ట్‌మెంట్ ఎలక్ట్రిసిటీ, రెడ్కో సంస్థ ప్రతినిధులు సోలార్ విద్యుత్ ఉత్పత్తికి కేటాయించిన స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సోలార్ ప్లాంట్ ఏర్పాటుతో ఆలయానికి ఆదాయంతో పాటు స్థానిక ప్రాంతానికి విద్యుత్ అవసరాలు తీరుతాయని, మహిళా సంఘాలకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ ఈఓ వేణు, ఏపిఎం, సీసీ, వీవోలతోప ఆటు జాన్కంపేట్ మహిళ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.